జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

కావలెను
రాష్ట్ర వ్యాప్తంగా నూతన శకాన్ని లిఖించబోతున్న
పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి
ఆంధ్రప్రదేశ్ 175 నియోజకవర్గాల నుంచి 175 మంది వాలంటీర్స్ ని నియమిస్తుంది.
ప్రతి వాలంటీర్ కు
నెలకు Rs.25,000/-
Salary ఇవ్వబడును.
విద్యా, వయసుతో సంబంధం లేకుండా ఎవరైనా వాలంటీర్ గా చేరవచ్చు.
ఆసక్తి గలవారు మీ బయోడేటాను ఆధార్ కార్డు తో సహా
మీ ప్రాంతంలో ఉన్న పార్స్ లీడర్స్ ని సంప్రదించవచ్చు.
లేదా ఈ క్రింది నెంబర్
7660027683 కి వాట్సాప్ చేయగలరు.

సంపుటి 15 సంచిక 252 విశాఖపట్నం శుక్రవారం 12 మే 2023 8 పేజీలు వెల : 5.00

# నిరుపేదల చిరకాల కోరికను నెరవేరుస్తాం..

## పురపాలక పట్టణాభివృద్ధి శాఖపై సీఎం జగన్ సమీక్ష..



అమరావతి: పురపాలక పట్టణాభివృద్ధి శాఖపై ఆంధ్రప్రదేశ్ సీఎం జగన్ సమీక్ష నిర్వహించారు. నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు కింద అమరావతిలో ప్రభుత్వం ఉచితంగా ఇళ్లపట్టాలు ఇవ్వనుంది. గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాలకు చెందిన పేదల సొంతింటి కల దీనితో సాకారం కానుంది. ఇది ఇళ్లు లేని నిరుపేదల చిరకాల కోరికను నెరవేర్చే బృహత్తర కార్యక్రమంటూ సీఎం జగన్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ మేరకు ఇళ్ల నిర్మాణానికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనను వెంటనే పూర్తి చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఎన్టీఆర్, గుంటూరు జిల్లాలకు చెందిన సుమారు 50 వేలమంది పేదలకు ఇళ్ల స్థలాల పంపిణీ కోసం తీసుకుంటున్న చర్యలను సీఎం జగన్ కు అధికారులు వివరించారు. 1402.58 ఎకరాల్లో 50,004 మందికి పట్టాలు ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. మొత్తం 21 లే అవుట్లలో పేదలకు ఇళ్లపట్టాలు పంపిణీ చేయనుంది. గుంటూరు జిల్లాకు చెందిన లబ్ధిదారులకు 10 లే అవుట్లలో, ఎన్టీఆర్ జిల్లాకు చెందిన లబ్ధిదారులకు 11 లే అవుట్లలో ఇళ్ల పట్టాలు అందించనుంది. ఈ స్థలాల్లో మౌలిక సదుపాయాలు కల్పనకు అన్నిరకాల చర్యలు తీసుకుంటున్నామని, జంగిల్ క్లియరెన్స్, ల్యాండ్ లెవలింగ్ పనులు ముగిశాయని అధికారులు వెల్లడించారు. దాదాపు 180 కిలోమీటర్ల మేర అంతర్గత గ్రావెల్ రోడ్లు వేసే పనులుకూడా చేపడుతున్నామని వెల్లడించారు. ప్రస్తుతం ఉన్న హైకోర్టుకు అదనపు భవనం నిర్మాణం కూడా పూర్తవుతోందని అధికారులు ఈ సందర్భంగా వెల్లడించారు. 76,300 చదరపు అడుగులు విస్తీర్ణంతో ఈ భవనం అందుబాటులోకి వస్తోందని, 14 కోర్టు హాళ్లకు అవసరమైన సదుపాయాల కల్పన కూడా జరుగుతోందని అధికారులు వివరించారు. సీఐటీఐఐఎన్ కార్యక్రమం కింద చేపడుతున్న పనులనూ వివరించిన అధికారులు.. దాదాపు 12 అర్బన్ ప్రాంతాల్లో ఈ పనులు చేపడుతున్నామని వివరించారు.

# సీఎం జగన్‌తో రాయుడు భేటీ..

## రాజకీయ రంగప్రవేశం ఖాయమేనా..?



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌కి చెందిన ప్రముఖ క్రికెటర్ అంబటి రాయుడు అధికార వైసీపీలో చేరే సూచనలు నిండుగా కనిపిస్తున్నాయి. కొన్ని రోజుల క్రితమే సీఎం వైయస్ జగన్ ప్రసంగాన్ని రీట్వీట్ చేసి చర్చనీయాంశంగా మారిన రాయుడు.. ఇప్పుడు తాడేపల్లిలో సీఎం క్యాంపు కార్యాలయానికి చేరుకున్నాడు. ఈ క్రమంలోనే నేరుగా ముఖ్యమంత్రి జగన్తో భేటి అయిన రాయుడు ఆయనతో ఏం మాట్లాడాడనేది ఇంకా తెలియరాలేదు.గుంటూరు జిల్లాకు చెందిన రాయుడు 2013–19 మధ్యకాలంటో భారత జట్టుకు ఆడాడు. ఆ తర్వాత జాతీయ క్రికెట్ నుంచి విరామం తీసుకుని ఐపీఎల్‌లో కొనసాగుతున్నాడు. ఈ క్రమంలోనే కొన్నిరోజుల కిందట సీఎం జగన్ శ్రీకాకుళం జిల్లా మూలపేట పోర్టుకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జగన్ ప్రసంగించగా, ఆ స్పీచ్‌ను అంబటి రాయుడు రీట్వీట్ చేశారు. అంతేకాక 'ఏపీలో ప్రతి ఒక్కరికీ మీపై విశ్వాసం ఉంది సార్' అంటూ క్యాప్షన్ కూడా రాసుకొచ్చాడు. అంతలోనే నేడు సీఎం జగన్‌తో భేటీ అయ్యాడు. దీంతో రాయుడు రాజకీయాలలోకి రంగప్రవేశం చేస్తున్నాడేమోనని సర్వత్రా చర్చ సాగుతోంది.




# పొత్తులుంటాయి..

## మెజార్టీ సీట్లు వస్తే సీఎం పదవి అదే వస్తుంది.. పవన్



మంగళగిరి : ఎన్నికలలో పొత్తులుంటాయని.. మెజార్టీ సీట్లు వస్తే సీఎం పదవి అదే వస్తుందని జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. మంగళగిరిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీని ఓడించడమే లక్ష్యమని అన్నారు. వైసీపీ వ్యతిరేక ఓటు చీలనివ్వమని మరోసారి తెలిపారు. లెఫ్ట్, రైట్ పార్టీలతో కలిసి పోటీ చేయాలని అనుకుంటున్నట్టు వివరించారు. వచ్చే ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ వ్యతిరేక ఓటు చీలనివ్వనని పునరుద్ఘాటించారు. అందుకు అవసరమైతే లెఫ్ట్, రైట్ పార్టీలతో కలిసే పోటీ చేయాలని అనుకుంటున్నట్టు వివరించారు. బలమైన ప్రధాన పార్టీలు కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఎపిలో కొన్ని ప్రాంతాల్లో తమకు గతంలో 30 శాతం ఓటింగ్ వచ్చిందని తెలిపారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మొత్తం మీద తమకు సరాసరి 7 శాతం ఓటు బ్యాంకు ఉన్నదని వెల్లడించారు ..వైసీపీ వ్యతిరేక ఓటు చీలిపోనివ్వబోమని జనసేనాని మరోసారి స్పష్టం చేశారు. ఇందుకోసం కొంతమందిని ఒప్పిస్తామని పరోక్షంగా బీజేపీని ఒప్పించే ప్రయత్నం చేస్తానని సంకేతాలు ఇచ్చారు. తాను ఢిల్లీ వెళ్లినప్పుడు ఈ అంశంపై చర్చించానని చెప్పుకొచ్చారు. పొత్తులు అనేవి కులానికి సంబంధించిన అంశం కాదని.. రాష్ట్రానికి సంబంధించిన అంశమని వ్యాఖ్యానించారు. తమ గౌరవానికి భంగం లేకుండా పొత్తులు విషయంలో ముందుకు సాగుతామని అన్నారు. రాష్ట్రంలో ముందస్తు ఎన్నికలు ఉంటాయని అంటున్నారని..తాను కూడా ఇకపై క్షేత్రస్థాయిలో తిరుగుతానని పవన్ అన్నారు.అలాగే రాష్ట్రంలో ముందస్తు ఎన్నికలు వచ్చే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోందని , అందుకే జూన్ నుంచి ఇక్కడే ఉంటానని పవన్ కళ్యాణ్ అన్నారు. ఇదే సమయంలో తాను సీఎం అభ్యర్థిగా ఉండే అవకాశం ఎలా ఉంటుందని ఆయన ప్రశ్నించారు. కర్ణాటకలో కుమారస్వామి తరహాలో తమకు గతంలో ఓ 30 సీట్ల వరకు వచ్చి ఉంటే దాని కోసం పట్టుబట్టే అవకాశం ఉంటుందని అన్నారు. అలా జరగలేదు కాబట్టి.. దీని గురించి ఏ రకంగా పట్టుబడతామని.. పరోక్షంగా తాను సీఎం అభ్యర్థిత్వం కోరబోనని తేల్చేశారు. మన బలం చూసి పదవి అన్నది రావాలని.. దీని కోసం కండీషన్లు పెడితే కుదరదని అన్నారు పవన్ .




## ఇమ్రాన్ కు సుప్రీంలో ఊరట..


### విడుదల చేయాలని ఆదేశం

పాకిస్తాన్: అవినీతి కేసులో అరెస్ట్ అయిన పాకిస్తాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌కు ఊరట లభించింది. ఆయనను తక్షణం విడుదల చేయాలని పాక్ సుప్రీం కోర్టు సైన్యాన్ని ఆదేశించింది. ఆయన అరెస్ట్ చట్ట విరుద్ధమని ధర్మాసనం పేర్కొంది. కాగా.. అవినీతి కేసు విచారణకు హాజరయ్యేందుకు వచ్చిన మాజీ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌ను రెండ్రోజుల క్రితం నేషనల్ అకౌంటబిలిటీ బ్యూరో (ఎన్ఏబీ) ఆదేశాల మేరకు పారామిలిటరీ రేంజర్లు మంగళవారం ఇస్లామాబాద్ లో అదుపులోకి తీసుకున్న సంగతి తెలిసిందే. అయితే ఇమ్రాన్ ను విడుదల చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. దీంతో ఇమ్రాన్ ఖాన్ ఇస్లామాబాద్ నుంచి లాహోర్ కు బయల్దేరారు. రేపు ఇస్లామాబాద్ హైకోర్టుకు హాజరు కావాలని ఇమ్రాన్ ఖాన్ ను సుప్రీంకోర్టు ఆదేశించింది

# షిండే రాజీనామా చేయాలి: ఉద్ధవ్‌ఠాక్రే



న్యూఢిల్లీ : ఉద్ధవ్‌ఠాక్రేని మళ్లీ ముఖ్యమంత్రిగా నియమించడం సాధ్యం కాదని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. గతేడాది శివసేన పార్టీలో సంక్షోభం ఏర్పడింది. బిజెపి కుట్రపన్ని ఠాక్రే ప్రభుత్వాన్ని కూలదోసి.. శివసేన పార్టీలోని ఎమ్మెల్యేలను తమ వైపుకి తిప్పుకొని నాటకీయ పరిణామాల మధ్య ఆపార్టీకే చెందిన ఏక్‌నాథ్‌షిండే బిజెపి సహకారంతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. ఆ సమయంలో గవర్నర్ కూడా బలపరీక్షకు కాలయాపన చేయడంతో.. ఏక్‌నాథ్‌షిండే ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. ఈ పరిణామాలపై ఠాక్రే వర్గం, షిండే వర్గం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశాయి. ఈ పిటిషన్లపై గురువారం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం విచారించింది. ఈ సందర్భంగా ఆ సమయంలో గవర్నర్ వ్యవహరించిన తీరును సుప్రీంకోర్టు తప్పుపట్టింది.'ఉద్ధవ్‌ఠాక్రే మెజార్టీ కోల్పోయారని నిర్ధారణకు వచ్చేందుకు.. గవర్నర్ ప్రభుత్వాన్ని పిలవడం సబబు కాదు. గవర్నర్ విచక్షణాధికారాలను అమలు చేసిన తీరు చట్టపరంగా లేదు. అలాగే పార్టీలోని అంతర్గత వివాదాలను పరిష్కరించడానికి బలపరీక్షను ఒక మాధ్యమంగా వాడలేం. అయితే ఉద్ధవ్‌ఠాక్రే బలపరీక్షను ఎదుర్కోకుండా రాజీనామా చేయడంతో.. తిరిగి ఆయనను సిఎంగా నియమించలేం. ఆయన ప్రభుత్వాన్ని పునరుద్ధరించలేం. ఠాక్రే రాజీనామా చేయడంతో షిండే... బిజెపి మద్దతుతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం.. గవర్నర్ షిండే వర్గంతో ప్రమాణస్వీకారం చేయించడం సమర్థనీయమే' అని సుప్రీం వెల్లడించింది. కాగా, షిండే, ఆయన వర్గ ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయకుండానే ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయించిన అప్పటి గవర్నర్ భగత్‌సింగ్ కోశ్యారీ నిర్ణయాన్ని.. వాదనల్లో భాగంగా ఉద్ధవ్ వర్గం ప్రశ్నించింది. అయితే ఉద్ధవ్ వర్గం లేవనెత్తిన అశంపై.. 'తిరుగుబాటు ఎమ్మెల్యేకు ఇప్పుడు అనర్హతవేటు వేయలేమని సుప్రీం వెల్లడించింది. అయితే అవిశ్వాస తీర్మానం ఎదుర్కొంటున్న స్పీకర్‌కు.. రెబల్ ఎమ్మెల్యేలకు అనర్హత నోటీసులు జారీ చేసే అధికారాలు ఉంటాయా లేదా అన్న అంశాన్ని మరింత అధ్యయనం చేయాల్సి ఉందని సుప్రీం అభిప్రాయపడింది. ఈ అంశాన్ని విస్తృత ధర్మాసనానికి బదిలీ చేస్తున్నట్లు సుప్రీం చెప్పింది.



# శరవేగంగా సాగుతున్న నెల్లూరు రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు

## స్టేషన్ భవనం యొక్క తూర్పు మరియు పడమర వైపుల పునాది మరియు కాంక్రీట్ పనులు పూర్తి
## అన్ని ప్లాట్‌ఫారమ్‌లలో ఎయిర్ కాంకోర్స్ మరియు సి ఓ పి నిర్మాణ పనులల్లో వేగంగా పురోగతి





నెల్లూరు: దక్షిణ మధ్య రైల్వే ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "రైల్వే స్టేషన్ల యొక్క మేజర్ అప్‌గ్రేడేషన్" క్రింద సుందరమైన ఫీచర్లతో ప్రపంచ స్థాయి సౌకర్యాలను కల్పించేందుకు గాను నెల్లూరు స్టేషన్ పునరాభివృద్ధి అనే ప్రాజెక్ట్‌ను చేపట్టింది. ఈ స్టేషన్ గ్రాండ్ ట్రంక్ మార్గంలో ఉంది మరియు ఇది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ముఖ్యమైన స్టేషన్లలో ఒకటి. స్టేషన్ పునరాభివృద్ధి పనులు ఈ పి సి విధానంలో మెస్సర్స్ ఎస్ సి ఎల్ ఇన్‌ఫ్రాటెక్ లిమిటెడ్, హైదరాబాద్ సంస్థకు అప్పగించింది. ఈ పనులను మే, 2024 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. కాంట్రాక్టు ఇచ్చిన నాటి నుంచి స్టేషన్ పునరద్ధరణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. ప్రాథమికంగా సైట్ కార్యాలయాలు, కాంక్రీట్ టెస్టింగ్ ల్యాబ్, మెటీరియల్ పేర్చేందుకు స్టోరేజీ షెడ్‌ల ఏర్పాటు ఇప్పటికే పూర్తయ్యాయి. కొత్త స్టేషన్ బిల్డింగ్ డిజైన్‌ను ఐఐటీ-మద్రాస్ ధ్రువీకరించారు. రైల్వే కోర్టు, జీఆర్పీ కార్యాలయాలకు తాత్కాలిక షెడ్లు నిర్మించి సంబంధిత శాఖలకు అప్పగించారు. కొత్త రీడెవలప్ చేయబడిన స్టేషన్ భవనం అన్ని ప్లాట్‌ఫారమ్‌లలో కవర్ ఓవర్ ప్లాట్‌ఫారమ్‌లను (సి ఓ పి) కల్గి ఉంటుంది. ఇందుకు సంబంధించి పీఎఫ్ నంబర్ 1 నుంచి 4 వరకు 44 నంబర్ల సీఓపీ పీడీల నిర్మాణం పూర్తికాగా, మరో 16 నంబర్ల పనులు పురోగతిలో ఉంది. అదే విధంగా 1 నుండి 4 ప్లాట్‌ఫారమ్‌లలో 29 సంఖ్యల సి ఓ పి స్టాంచ్‌లు కూడా పూర్తయ్యాయి. పునరాభివృద్ధి చేయబడిన స్టేషన్ లో నీటి అవసరాలను తీర్చడానికి, 6 లక్షల లీటర్ల నీటి సామర్థ్యంతో ఒక గ్రౌండ్ లెవల్ రిజర్వాయర్ ను నిర్మించేందుకు ప్రణాళిక రూపొందించారు. దీని నిర్మాణం కోసం త్రవ్వకం పని మరియు పునాదుల పనులు పూర్తయింది. భవిష్యత్ ప్రయాణీకుల అవసరాలను తీర్చడానికి, తూర్పు మరియు పడమర రెండు వైపులా ఉన్న భవనాలకు అదనపు మార్పులు చేయబడుతున్నాయి. దీనికి సంబంధించి, తూర్పు వైపు స్టేషన్ భవనం మరియు పశ్చిమ వైపు భవనం యొక్క పునాదుల కోసం తవ్వకం పనులు పూర్తయ్యాయి. పునరాభివృద్ధి స్టేషన్‌లో అన్ని ప్లాట్‌ఫారమ్‌లను కలుపుతూ విశాలమైన ఎయిర్‌కోర్స్ ఉంటుంది. దీని నిర్మించడం కోసం, ప్లాట్ ఫారం-4 మరియు ప్లాట్ ఫారం-1 రెండింటిలో అంటే తూర్పు మరియు పడమర వైపులా ఎయిర్ కాన్కోర్స్ కోసం పునాదుల తవ్వకం పూర్తయింది. ఈ సందర్భంగా దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ అరుణ్ కుమార్ జైన్ మాట్లాడుతూ ...నెల్లూరు స్టేషన్‌లో ప్రారంభమైన అప్‌గ్రేడేషన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయని, షెడ్యూల్ ప్రకారం పనులు పూర్తవుతున్నాయని తెలిపారు. అప్‌గ్రేడేషన్ పనులు రైలు వినియోగదారులకు అంతరాయం లేని అనుభవాన్ని అందించడానికి అలాగే ఆధునిక సౌకర్యాలతో స్టేషన్‌కు సౌందర్య రూపాన్ని ఇస్తాయని ఆయన పేర్కొన్నారు.

## సూర్యరాయ విద్యానంద గ్రంథాలయానికి ఇన్వెర్టర్ బహుకరణ



పిఠాపురం, ప్రజాపాలన ప్రతినిధి: :పిఠాపురం నియోజకవర్గం పి.వి.రావు మాల మహానాడు ఆధ్వర్యంలో పిఠాపురం పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలో గల శ్రీ సూర్యరాయ విద్యానంద గ్రంథాలయానికి గురువారం ఒక ఇన్వెర్టర్ ను బహుకరించారు. దీనిని పి.వి.రావు మాల మహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మారెళ్ళ సోమరాజు,మాజీ జిల్లా అధ్యక్షులు బత్తిన శామ్యూల్ చేతుల మీదుగా గ్రంథాలయ ప్రధాన కార్యదర్శి కొండేపూడి శంకరరావు,గ్రంథాలయ సభ్యులు అల్లవరపు నగేష్,అడబాల హరిబాబు ఇన్వెర్టర్ ను స్వీకరించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ ప్రధాన కార్యదర్శి కొండేపూడి శంకరరావు,దాతలైన పి.వి.రావు మాల మహానాడు కమిటీకి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పి.వి.రావు మాల మహానాడు పిఠాపురం పట్టణ అధ్యక్షులు వేలంగి వెంకటేష్,జిల్లా ప్రధాన కార్యదర్శి కొంగు నూకరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ దడాల నూకరాజు,నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఇజ్జిన చలపతిరావు,పట్టణ ప్రధాన కార్యదర్శి బీరా శ్రీను,కార్యవర్గ సభ్యుడు నల్లి చిన్నబాబు,రోకళ్ళ సూరిబాబు,వేమగిరి సోమరాజు,పోతుల శ్రీనివాసు పాల్గొన్నారు.

## మల్లాది బాలాత్రిపుర సుందరమ్మ వారికి నివాళులర్పించిన నగరంలో ప్రముఖులు..




ఎన్టీఆర్ జిల్లా ప్రజాపాలన ప్రతినిధి: విజయవాడ సెంట్రల్ సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు. మాతృమూర్తి మల్లాది బాలా త్రిపుర సుందరమ్మ 01/05/2023 తేదీన స్వర్గస్తుల య్యారు వారి చిత్ర పటానికి నగరంలో ప్రముఖులు. వేసిని వాళి అర్పించి ,కుటుంబ సభ్యులను పరామర్శించిన డిప్యూటీ మేయర్ శ్రీ శైలజ రెడ్డి. కైకలూరు జంపన రామలింగరాజు ,సత్యనారాయణ రాజు, కనపర్తి కొండ 28వ డివిజన్ ఇంచార్జ్. , కార్పొరేటర్లు రాజేష్ , మహదేవ అప్పాజీ.. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తుంపాల వరప్రసాద్. కొప్పిశెట్టి దుర్గారావు. పొదుగంటి నాగరాజు. కుంచం యోహాను. సెంట్రల్ సోషల్ మీడియా కన్వీనర్ మీసాల సత్యనారాయణ. పలువురు పెద్దలు. ఎమ్మెల్యే విష్ణు ని పరామర్శించి వారికి మనోధైర్యన్ని తెలిపారు

## ప్రజా చార్జ్‌షీట్ కు విశేష స్పందన, ప్రభుత్వ వ్యతిరేకతకు నిదర్శనం: బిజెపి బాపట్ల జిల్లా అధ్యక్షులు మువ్వల వెంకట రమణారావు



చీరాల, మే 11, ప్రజాపాలన : భారతీయ జనతా పార్టీ చేపట్టిన ప్రజా చార్జి షీట్ కార్యక్రమానికి, ప్రజల నుండి విశేష స్పందన లభించ టాన్ని బట్టి, ప్రభుత్వ వ్యతిరేకత కి నిదర్శనమని, బిజెపి బాపట్ల జిల్లా అధ్యక్షులు మువ్వల వెంకట రమణారావు అన్నారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పార్టీ ఆదేశాలననుసరించి, రాష్ట్రవ్యాప్తంగా ప్రతి మండ లంలోను, ప్రతి పట్టణంలోనూ, వైఎస్సార్ ప్రభుత్వం, ప్రజా ప్రతినిధుల అవినీతి, అక్రమాలపై అభియోగాల స్వీకరణ ద్వారా ప్రజా ఛార్జ్ షీట్ కార్యక్రమం చేపట్టడం జరిగింది. అందులో భాగంగా, చీరాల పట్టణము నందు ముక్కోణం పార్కు వద్ద, చీరాల రూరల్ మండలం జాండ్రపేట శివాలయం వద్ద ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఇందులో చాలా మంది ప్రజలు పాల్గొని, వారి యొక్క ఇబ్బందులను, అభియోగాలను తెలియజేశారని బిజెపి నాయకులు వెల్లడించారు. కార్యక్రమంలో భార తీయ జనతా పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షులు మువ్వల వెంకట రమణారావు, చీరాల అసెంబ్లీ ఇంచార్జ్ అరవపల్లి కుమార్, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడికొండ భరణిరావు, బిజెపి పట్టణ అధ్యక్షులు శంకరశెట్టి నాగేశ్వరరావు, బిజెపి జిల్లా కార్యదర్శి కాకర్ల వెంకటేశ్వరరావు, భారతీయ జనతా పార్టీ యువమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వేముల వెంకటేష్, జిల్లా అధ్యక్షులు నాశన మణికుమార్, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు తడవర్తి చంద్రశేఖర్, చీరాల కో- కన్వీనర్ వింజమూరి శ్రీనివాసరావు, చీరాల పట్టణ కార్యదర్శి అవ్వారు హనుప్రసాద్, బిజెపి నేత లు మానేపల్లి సాంబశివరావు, గంజి.లక్ష్మయ్య, గుగ్గిలం.కృష్ణమూర్తి, మువ్వల.రామచంద్రరావు, మువ్వల.ప్రసాద్, వై.మురళి, ఏ.కుమార్‌రాజా తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమస్య తెలిపిన వెంటనే స్పందించటం ప్రశంసనీయం: డాక్టర్ తాడివలస దేవరాజు



చీరాల, మే 11, ప్రజాపాలన : రోడ్డు నిర్మాణ సమస్య తెలిపిన వెంటనే, వైయస్సార్సీపి చీరాల నియోజకవర్గ ఇన్చార్జి కరణం వెంకటేష్ స్పందించిన తీరు ప్రశంసనీయమని, సమస్య తెలిపిన వెంటనే స్పందించడం పట్ల, ఆ ప్రాంతవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారని, శ్రీ కామా క్షి కేర్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ తాడివలస దేవరాజు ఆనందం వ్యక్తం చేశారు. చీరాల నియోజకవర్గం, వేట పాలెం మండలం, కొత్తపేట పంచాయతీ ప్రసాద్ నగరంలో, ఆంజనేయ స్వామి గుడికి వెళ్లే రోడ్ నిర్మాణం కొరకు, ఆలయ కమిటీ సభ్యులు చీరాల శాసన సభ్యులు కరణం బలరామ కృష్ణమూర్తికి, వైఎస్ఆర్సీపి చీరాల ఇంచార్జ్ కరణం వెంకటేష్ లకి, తమ సమస్యను తెలియజేసి, అర్జీ పెట్టుకున్నా రు. ఈ నెలలో హనుమాన్ జయంతి ఉన్నందున, భక్తుల రాకపోకలకు ఇబ్బంది లేకుండా, ఉండేందుకు రోడ్డు నిర్మాణం చేపడితే బాగుంటుం దని విజ్ఞప్తి చేశారు. వెంటనే స్పందించిన వైసిపి చీరాల ఇంచార్జ్ కరణం వెంకటేష్, స్వయం గా ప్రసాద్‌నగరం వచ్చి, రోడ్డుని పరిశీలించారు. ఈ సందర్భంగా వైసీపీ ఇంచార్జి స్థానికులతో మాట్లాడుతూ, యుద్ధ ప్రాతిపదికన రోడ్డు నిర్మించే విధంగా, అధికారులకు తెలియజేసి, చర్యలు తీసుకుంటామని, హామీ ఇవ్వడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ తాడివలస దేవరాజు, నంగు రాజశేఖర్ రెడ్డి, ఆంజనేయస్వామి కమిటీ సభ్యులు దండే ముసలారెడ్డి, నక్కల శ్రీనివాస్, వీసా.రత్తయ్య, వీసా శంకర్, వడ్లమూడి కోటేశ్వరరావు, బూదాటి వెంకటే శ్వర్లు, ప్రసాద్ నగరం యువత పాల్గొన్నారు.

## సిండికేట్‌కాలనీ యూత్ సామాజిక సేవాదృక్పథం అభినందనీయం: శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ తాడివలస దేవరాజు



చీరాల, మే 11, ప్రజాపాలన : ఈపూరుపాలెం పంచాయతీ సిండికేట్ కాలనీ యూత్, చేపడుతున్న సామాజిక సేవలు, వారి సామాజిక సేవా దృక్పథం అభినందనీయమని, శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ తాడివలస దేవరాజు అన్నా రు. చీరాల మండలం, ఈపూరు పాలెం పంచాయతీ, సిండికేట్ కాలనీ బైపాస్ నందు, బూదాటి వెంకట కళ్యాణ్ జయంతిని పురస్కరిం చుకొని, సిండికేట్ కాలనీ యూత్ ఆధ్వర్యంలో, ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని, ముఖ్యఅతిథిగా హాజరైన శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ తాడివలస దేవరాజు, మొదటి రోజు మజ్జిగ పంపిణీ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ తాడివ లస దేవరాజు మాట్లాడుతూ, సిండికేట్ కాలనీ యూత్ వెంకట కళ్యాణ్ జ్ఞాపకార్థం, చలివేంద్రాన్ని ప్రారంభించడానికి సహకరించిన వారిని అభినందించారు. ఎండలు ఎక్కువ ఉన్న సంద ర్భంలో, మజ్జిగ పంపిణీ చేయడం మంచి కార్యక్రమమని,ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యత తో, ముందుకు వచ్చి సమాజ సేవలో పాల్గొనాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో బూదాటి నాగమల్లేశ్వరరావు, బూదాటి వెంకట్ కుమార్, ఉప్పూరి రుద్ర శ్రీనివాస్, నాగ మల్లి, అరవింద్, రాజేష్, అర్జున్, సాయి, తేజ, సిండికేట్ కాలనీ యూత్ పాల్గొన్నారు.

## జాతీయ సాంకేతికత వారోత్సవాల్లో విజయనగరం విద్యార్థుల ప్రదర్శన

**అభినందించిన పాఠశాల విద్యాశాఖ కమీషనర్, సమగ్ర శిక్షా ఎస్పీడీ**

**వ్యవసాయ (బయో) వ్యర్థాలతో బ్యాగుల తయారీ ప్రాజెక్టు**



ఢిల్లీ, ప్రజా పాలన ప్రతినిధి : దిల్లీలోని ప్రగతి మైదానంలో గురువారం జరిగిన 'జాతీయ సాంకేతికతా వారోత్సవం 2023'లో ఆంధ్రప్రదేశ్ నుంచి వ్యవసాయ వ్యర్థాలతో బ్యాగులు తయారీ (పేపర్ అండ్ ప్లాస్టిక్ ఫ్రీ ప్యాకింగ్) ప్రాజెక్టును ప్రదర్శించినట్లు పాఠశాల విద్యాశాఖ కమీషనర్ ఎస్.సురేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. 'జాతీయ సాంకేతికతా వారోత్సవం 2023' కార్యక్రమాన్ని గౌరవ ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఈ నెల 11వ తేదీ నుంచి 15వ తేదీ వరకు జరిగే ఈ ప్రదర్శనలో దేశవ్యాప్తంగా 40 అటల్ టింకరింగ్ ల్యాబ్ లు పాల్గొనగా, మన రాష్ట్రం నుంచి విజయనగరం జిల్లా ధర్మవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని అటల్ టింకరింగ్ ల్యాబ్ కు ఈ అవకాశం దక్కింది. తొమ్మిదో తరగతి చదువుతున్న వానపల్లి యశస్విని, మండా మాధురి, వెదురుపర్తి వరప్రసాద్ గైడ్ టీచర్ వానపల్లి రమేశ్ పాల్గొన్నారని తెలిపారు. విద్యార్థులు తయారు చేసిన పేపర్ ప్లేటులు, ప్లాంట్ పాట్స్, హ్యాండ్ బ్యాగులు, స్టేషనరీ ఫైల్స్, గిఫ్ట్ ప్యాకింగ్ బాక్సులు వంటివి ప్రదర్శించారు. ప్రధాని నరేంద్ర మోదీ తో పాటు, కేంద్ర మంత్రులు, శాస్త్రవేత్తలు తదితరులు తిలకించారు. డీఆర్డీవో (భారత రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ) చైర్మన్, భారత రక్షణమంత్రి సాంకేతిక సలహాదారు డా. జి.సతీష్ రెడ్డి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు, గైడ్ టీచరుకు పాఠశాల విద్యాశాఖ కమీషనర్ శ్రీ ఎస్.సురేష్ కుమార్ గారు, సమగ్ర శిక్షా ఎస్పీడీ బి.శ్రీనివాసరావు, ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ డా. బి.ప్రతాప్ రెడ్డి ప్రత్యేక అభినందనలు తెలిపారు.


**ఈ ప్రాజెక్టు ఆశయం - ప్రత్యేకత ఇదీ...**

మహాసముద్రాల్లో 2030 నాటికి జలాచర జీవులకంటే ప్లాస్టిక్ పరిమాణమే ఎక్కువని సర్వేలు చెబుతున్నాయి. బాధ్యతారహితంగా ప్లాస్టిక్‌ను ఉపయోగించడం వల్ల గ్లోబల్ వార్మింగ్, పర్యావరణ మానసిక కాలుష్యం, వాతావరణం మార్పుల కారణంగా మిలియన్ల జీవ జాతులు అంతరించిపోతున్నాయి. కాబట్టి భారతదేశం వంటి కొన్ని దేశాలు క్యారీ బ్యాగులు, స్ట్రాలు, ప్లాస్టిక్ స్పూన్లు, టీ గ్లాసులు వంటివి నిషేధించాయి. కాగితంతో తయారు చేసిన ఉత్పత్తుల వైపు మళ్లడానికి సిద్ధంగా ఉన్నాయి. అయితే అటవీ విస్తీర్ణం 30% నుండి 17%కి వేగంగా తగ్గుతోంది. దీనివల్ల కాగితం ఉత్పత్తి కూడా తగ్గి పర్యావరణంలో భారీగా సమతుల్యత లోపిస్తుంది. ఇదే ఈ పిల్లల ఆలోచన. ప్లాస్టిక్, కాగితం వినియోగించకుండా పర్యావరణాన్ని రక్షించాలని అనుకున్నారు.

## పుస్తకం విజ్ఞానానికి సమస్తము

నూజివీడు, మే 11, ప్రజాపాలన ప్రతినిధి: పుస్తకమే సర్వవిజ్ఞానానికి సోపానంగా నిలుస్తుందని రిటైర్డ్ ఎంఈఓ గోవిందరాజు తెలియజేశారు. నూజివీడు పట్టణంలోని ఎస్ ఆర్ ఆర్ బాయ్సు హైస్కూల్ ఆవరణంలో ఉన్న ప్రథమ శ్రేణి శాఖ గ్రంథాలయంలో కొనసాగుతున్న సమ్మర్ క్యాంపు గురువారం నాలుగవ రోజుకు చేరింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రిటైర్డ్ ఎంఈఓ గోవిందరాజు మాట్లాడుతూ విద్యార్థులు వేసవి సెలవులను వృధా చేయకుండా పుస్తక పఠనం కొనసాగించాలన్నారు. అందుకు చక్కని వేదికగా వేసవి శిక్షణ తరగతులను కొనసాగిస్తున్న గ్రంథాలయాలు ఉన్నాయని తెలిపారు. చక్కని ఆటలు, పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొంటూ చదువుకోవడం కోసం అవకాశం కల్పిస్తున్నట్లుగా తెలియజేశారు. విద్యార్థి ఏ దీప్తి చిన్నారి విద్యార్థుల కోసం కవితలు కథలు చదివి వినిపించి అందరి మన్ననలు చూరగొంది. దీప్తి మాట్లాడుతూ కథలు చదవడం, వినడం ద్వారా గొప్ప నీతి, పెద్దలు అందించిన సంస్కృతి సాంప్రదాయాలు తెలుసుకోవడం జరుగుతుందన్నారు. మన పూర్వీకులు క్రమశిక్షణతో జీవితాన్ని కొనసాగించారని, అంతే క్రమశిక్షణ గల జీవితాన్ని నేటి తరం ముందుకు తీసుకువెళ్లాలని తెలియచేసింది. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ బిహెచ్ శ్రీనివాస్, సిబ్బంది నాగలక్ష్మి, యశ్వంత్ పాల్గొన్నారు.

## మూడు నెలల జీతాలు వెంటనే చెల్లించాలి



బాపట్ల ప్రజాపాలన రూరల్ మే 11:జగన్మోహన్ రెడ్డి పాద యాత్ర లో ఇచ్చిన హామీని వైసిపి ప్రభుత్వం వచ్చాక 104 నేరుగా ప్రభుత్వ మే నిర్వహిస్తుంది అని నాడు పాద యాత్ర లో ఇచ్చిన హామీని గుర్తుచేస్తూ 104 ఉద్యోగస్తులు గ్రామీణ పట్టణ ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని ఉదేశం తో 104 వాహనాని ఎఫ్ పి సి పేరుతో ప్రజలకు మెరుగైన కార్పొరేట్ వైద్యం అందించాలని ముఖ్యమంత్రి సంకల్పించారు. అందుకు భినంగా ఏళ్ళ తరబడి 104 వాహనలో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన వైద్యం కోసం తపన పడుతున్న ఉద్యోగుల డిమాండ్స్ ని తీర్చాలని లేకపోతే దశల వారిగా ఆందోళన ను మరింత తీవ్రతం చేస్తామంటూ ఏపీ 104 మెడికల్ యూనియన్ ఎంప్లాయిస్ హెచ్చరించారు. ప్రతినెలా ఒకటో తేదీన జీతం వచ్చేలా చేర్యలు తీసుకోవాలని, బకాయిపడ్డ జీతాలను తక్షణం మంజూరు చేయాలనీ104 ఉద్యోగస్తులు ని ఏపీ సి ఓ ఎస్ లో కలపాలని అదేవిధంగా ఈ ఎస్ ఐ పి ఎఫ్ సౌకర్యలను కల్పించాలని 104 సిబంది డిఎంహెచ్వో ని కలిసి వినతి పత్రం అందచేశారు. రాష్ట్ర కమిటీ ఆదేశాలు మేరకు గురువారం జిల్లా అధికారులను కలిసి వినతి పత్రాలు అందచేయడం జరుగుతుంది. ఈ సందర్భంగా మాట్లాడుతూ 104 లో పనిచేస్తున్న తమకు గత 3 నెలలు గ జీతాలు మంజూరు చేయడం లేదని అలాగే ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.

## భూరక్ష సర్వే రాళ్లు పాతే ప్రక్రియను పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్



మచిలీపట్నం కలెక్టరేట్ మే 11 ప్రజాపాలన :జిల్లాలో రీసర్వే పూర్తయిన గ్రామాలలో భూరక్ష సర్వే రాళ్లను పాతే ప్రక్రియను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధికారులను ఆదేశించారు.గురువారం అమరావతి సచివాలయం నుంచి రాష్ట్ర భూపరిపాలన ప్రధాన కమీషనర్(సీసీఎల్ఏ) జి.సాయిప్రసాద్ జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియోకాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ నుంచిజిల్లా కలెక్టర్ పి.రాజాబాబు జాయింట్ కలెక్టర్ డా. అపరాజిత సింగ్ లతో కలసి పాల్గొన్నారు. రెండవదశ గ్రౌండ్ ట్రూతింగ్ ప్రగతి, భూరక్ష సర్వే రాళ్లు పాతడం, భూహక్కు పత్రాల పంపిణీ ప్రగతిలపైఆయన సమీక్షించారు. జిల్లాలో రెండవ దశ గ్రౌండ్ ట్రూతింగ్ వంద శాతం పూర్తిచేశామనితెలుపుతూ రీసర్వే పూర్తయిన గ్రామాలలో కోర్టు వివాదాలు, అసైన్డ్ భూముల వారసత్వ సమస్యలుతలెత్తిన వాటికి భూరక్ష పత్రాలు పంపిణీ పెండింగ్లో ఉన్నట్లు సీసీఎల్ఏ కమీషనర్ కు కలెక్టర్తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని వంద గ్రామాలలో భూరక్ష సర్వేరాళ్లుపాతడం లక్ష్యం కాగా, 63 గ్రామాలలో సర్వే రాళ్లను పాతడం పూర్తయ్యిందని తెలిపారు. మిగిలిన 36 గ్రామాలలో ఆ ప్రక్రియ కొనసాగుతూ ఉందని, ఒక గ్రామానికి సర్వే రాళ్లు రావలసి ఉందని అన్నారు. 33,835 భూహక్కు పత్రాలు ముద్రించి జిల్లాకు సరఫరా చేయగా, వాటిలో 31,345ఇప్పటికే రైతులకు పంపిణీ చేసినట్లు తెలిపారు. మిగిలిన 2,490 భూహక్కు పత్రాలు పంపిణీచేయవలసి ఉన్నదని చెప్పారు. అధికారులకు నిర్దేశించిన లక్ష్యాలను చేరుకుని పురోగతినిసాధించాలని కలెక్టర్ సూచించారు.జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వర్లు, సర్వే ఏడీ గోపాల్ రాజా, కలెక్టరేట్ తహసీల్దార్ ఎం.హరనాథ్ కలెక్టర్ తో పాటు వీడియోకాన్ఫరెన్స్లో పాల్గొన్నారు.

## 64వ డివిజన్ లో 9 లక్షల రూపాయలతో కమ్యూనిటీ హాల్ తో పాటు పార్క్ మరమత్తులు



విజయవాడ : ఆంధ్రప్రదేశ్ ప్రణాళికా బోర్డు ఉపాధ్యక్షులు మరియు విజయవాడ సెంట్రల్ శాసనసభ్యులు మల్లాది విష్ణువర్ధన్ ఆదేశాలతో 64 వ డివిజన్ కార్పొరేటర్ యర్రగొర్ల తిరుపతమ్మ శ్రీరాములు రాధా నగర్ మీ సేవ పార్క్ వద్ద గల కమ్యూనిటీ హాల్ ను సందర్శించడం జరిగినది కార్పొరేటర్ తిరుపతమ్మ స్థానిక నాయకులతో మాట్లాడుతూ 9 లక్షల రూపాయలతో కమ్యూనిటీ హాల్ తో పాటు పార్క్ మరమత్తులు జరిపి నూతన భవనం గా అభివృద్ధిలోకి తీసుకురావడం జరిగుతుందని తెలియజేస్తూ మరియు పార్క్ ఆవరణలోని చిన్న పిల్లలు ఆడుకునే ఆట వస్తువులను పరిశీలించడం జరిగినది ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ యర్రగొర్ల తిరుపతమ్మ శ్రీరాములు తో పాటు సచివాలయ ఇంజనీరింగ్ సెక్రటరీ సాయిలత, డివిజన్ కోఆర్డినేటర్ ఇస్మాయిల్, ఇన్చార్జ్ జిల్లెల్ల శివశంకర్, సచివాలయ కన్వీనర్ అగురు త్రినాథ్ ,గుగృహసారథులు గురల ఏసుబాబు, తాండవ కోటి చైతన్య పాల్గొన్నారు

## నియోజకవర్గ అభివృద్ధికి నిరంతర కృషి



నరసాపురం, మే 11 (ప్రజాపాలన ప్రతినిధి) :నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్, స్థానిక శాసనసభ్యులు ముదునూరి ప్రసాదరాజు అన్నారు. గురువారం పట్టణంలోని 8వ వార్డులో రూ. 15 లక్షల వ్యయంతో నిర్మించనున్న కమ్యూనిటీ హాలుకు, స్థానిక వై.యన్ కళాశాలలో 12 లక్షల రూపాయల నిధులతో నిర్మించనున్న వాకింగ్ ట్రాక్ నిర్మాణానికి ప్రభుత్వ చీఫ్ ముదునూరి ప్రసాదరాజు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడప గడపకి మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రతి సచివాలయానికి రూ. 20 లక్షల నిధులు మంజూరుచేసి అభివృద్ధి పనులు చేపడుతున్నామని అన్నారు. ప్రతీ గడపకు పర్యటించినప్పుడు స్థానిక ప్రజలు కోరిక మేరకు సుమారు 21 గ్రామాల్లో కమ్యూనిటీ భవనాలు నిర్మిస్తున్నామని అన్నారు. పేద, మధ్యతరగతి ప్రజలు వారి కుటుంబంలో జరిగే చిన్న చిన్న శుభకార్యాలను ఈ కమ్యూనిటీ భవనాలలో నిర్వహించుకోవచ్చునని ఆయన అన్నారు. రాష్ట్రంలోని సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఇవ్వడమే రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, మున్సిపల్ ఛైర్ పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ జయరాజు, కౌన్సిలర్లు, పలువురు పార్టీ నాయకులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పచ్చని చెట్లకు మనుగడేది..?



మచిలీపట్నం మే 11 ప్రజాపాలన : పచ్చదనానికి పరిశుభ్రతకు జగనన్న ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. కానీ నగరపాలక సంస్థ అధికారుల, ప్రభుత్వ కార్యాలయ సిబ్బంది అవగాహనా లోపాల వల్ల, పచ్చని చెట్లు నేలకూలుతున్నాయి. పచ్చని చెట్లు,ప్రగతికి మెట్లు అని అంటారు. భావితరాలకు పచ్చని చెట్లు చల్లని నీడను, పండ్లను ఇస్తుందనే సంకల్పంతో చెట్లను పెంచి పోషించడం అనాదిగా వస్తున్న ఆచారం. పాఠశాలల్లో కూడా విద్యార్థులకు ఇంటింటికి మొక్క నాటాలి అని ఉపాధ్యాయులు చక్కని సందేశాన్ని అందిస్తారు. ఆ ప్రకారం విద్యార్థులు ప్రతి ఇంటిలోనూ మొక్కలను నాటి సంరక్షిస్తున్నారు. తరతరాల సంస్కృతి, చల్లని నీడను ఇచ్చేవి చక్కని చెట్లే. అలాంటి చెట్లు సిబ్బంది నిర్లక్ష్య వైఖరి వల్ల మోడుగా మారిపోతున్నాయి. జిల్లా ప్రధాన కేంద్రమైన కలెక్టరేట్ కు వెళ్లే ప్రధాన రహదారిలోనే ఈ దుస్థితి దాపురించిందంటే, నగరపాలక సంస్థలో ఉన్న 50 డివిజన్లలో పరిస్థితి ఏ విధంగా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. నిన్న మొన్నటి వరకు పచ్చని చెట్లతో , ఆకులతో, అలరారిన, కలెక్టరేట్ కు వెళ్లే రహదారి నేడు బోసి పోయి కనిపిస్తోంది. సంబంధిత కార్యాలయాలు కనపడటం లేదు అనే నెపంతో, పచ్చని చెట్లను నరికి వేయడం వల్ల రహదారులు , భవనాల శాఖ ప్రధాన కార్యాలయం వద్ద వెల వెల బోతో కనిపిస్తోంది. ఈ కార్యాలయాల వద్ద గత రెండు రోజులుగా పచ్చని చెట్లను నరికివేసి రోడ్డు పక్కన పడేసిన దుస్థితి చూసి, నగర ప్రజలు ఔరా అంటూ ముక్కున వేలేసుకుంటున్నారు. ఏ ఉద్దేశంతో చెట్లను నరికారో తెలియదు కానీ, కనీసం నరికిపారేసిన కొమ్మలు ఇత్యాది వ్యర్థ పదార్థాలు రెండు రోజులు గడుస్తున్నా, కలెక్టరేట్ కి వెళ్లే రహదారి పక్కనే పడుండి మమ్మల్ని ఎవరు పట్టించుకుంటారు? అన్నట్లుగా దీనంగా చూస్తున్నాయి. ఈ చెట్లను రహదారులు భవనాల శాఖకు చెందిన సిబ్బంది నరికారో, నగరపాలక సంస్థ సిబ్బంది నరికారో, చిదంబర రహస్యంలా మారింది . మొక్కలకు కావలసింది ,కొద్దిగా మంచి నీళ్లు మాత్రమే. వాటి చుట్టూ కంచె వేసి కాపలాకాసే కాపలా దారులే కరువయ్యారు. ప్రతి సంవత్సరం వివిధ కార్యాలయాల్లో, ప్రాంగణాల్లో, రహదారుల పక్కన మొక్కలు, నాటే మహా యజ్ఞాన్ని ప్రభుత్వం చేపడుతోంది. కానీ ఆ మొక్కల్ని సంరక్షించే బాధ్యత సంబంధిత కార్యాలయ సిబ్బందికే వర్తిస్తుంది. ఎవరో ప్రకృతి ప్రేమికులు తప్ప , మిగతావారు నాకెందుకులే? అనే భావనలో ఉండడం వల్ల చెట్లకు, ఈ దుస్థితి ఏర్పడింది. మండే ఎండల్లో పాదాచారులకు, ప్రజలకు చల్లని నీడని ఇచ్చి వడదెబ్బ నుండి కాపాడేవి చెట్లే. చక్కని ఆక్సిజన్ ని అందించే ప్రాణ వాయువు కూడా.. అందుకే ఆనాడే అశోక చక్రవర్తి ,నీడను ఆరోగ్యాన్ని ఇచ్చే చెట్ల పరిరక్షణకు కృషి చేశారు. భావి తరాలకు చెట్లే జీవనాధారం. అలాంటి చెట్లను సంరక్షించే బాధ్యత అటుంచి, ఆకులు రాలి కార్యాలయ పరిసరాలు అపరిశుభ్రంగా ఉంటున్నాయనే నెపంతో , ఏకంగా పచ్చని చెట్లనే నరికి వేయడం దారుణం, అమానుషం, అని నగర ప్రజలు భావిస్తున్నారు. అలాగే నగరపాలక సంస్థలో ఉన్న 50 డివిజన్ల లో పారిశుద్ధ్య పరిస్థితి కూడా అధ్వానంగా తయారయింది. ముఖ్యంగా జిల్లా జడ్జి నివాసం ఉండే సమీప ప్రాంతాల్లో, రాత్రి సమయాల్లో మందు బాబుల వీరంగంతో, అసాంఘిక కార్యక్రమాలతో పరిసర ప్రాంతాలన్నీ అపరిశుభ్ర వాతావరణన్ని తలపిస్తున్నాయి. కూత వేటు దూరంలో ఉన్న ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది కూడా ఆ వైపు కన్నెత్తి చూడకపోవడం గమనార్హం. దీనికి తోడు ఆ ప్రాంతం లో ఒక్క జిల్లా జడ్జి నివాసం ముందు తప్ప, మిగిలిన ప్రాంతాల్లో వీధి లైట్లు కూడా వెలగని దుస్థితి దాపురించిందని ఆ ప్రాంత వాసులు చెప్పుకుంటున్నారు. ఎక్కడికక్కడ మురుగు కాలువల్లో పూడికలు తీయకపోవడం వల్ల, తీవ్ర దుర్గంధం, దోమల బెడద ఎక్కువైంది.ఇలాంటి అపరిశుభ్ర వాతావరణంలో వీధి కుక్కల బెడద కూడా ఎక్కువగానే ఉంది. భారీ మూల్యం చెల్లించుకోక ముందే మేల్కొంటే, మానవ ప్రగతి పరిమళిస్తుంది. ప్రభుత్వ ఆశయం నెరవేరుతుంది. మరి ఆ దిశగా కృషి చేసే సంకల్పంతో బందరు నగర దశ మారుస్తారు అని. ఆశిద్దాం. ఇటీవల జిల్లా కలెక్టర్ పి రాజబాబు పచ్చదనం, పరిశుభ్రత, డెంగ్యూ వ్యాధి నివారణకు చేపట్టే చర్యలపై ఈనెల 16 నుండి ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు అధికారులు, నగరపాలక సిబ్బంది డెంగ్యూ నివారణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నగరంలోని పారిశుధ్య పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే, అన్న చందంగా ఉన్న ఈ తరుణంలో, నగరపాలక సంస్థ అధికారులు, జిల్లా అధికారులు,సచివాలయం సిబ్బంది, కార్పొరేటర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పారిశుధ్య నిర్వహణలో ఎలాంటి విప్లవాత్మక చర్యలు తీసుకుంటారో వేచి చూద్దాం...!

## జిల్లా వ్యాప్తంగా ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలపై పోరాటం: లక్ష్మణ్ రావు



గోకవరం ప్రజా పాలన మే 11: రాష్ట్ర వ్యాప్తగా ఉన్న ఆర్టీసీ ఎస్సీ / ఎస్టీల ఉద్యోగుల సమస్యల పై నిరంతరం పోరాటం ఉంటుందని ఆర్టీసీ ఎస్సీ, ఎస్టీల ఉద్యోగుల సంక్షేమ తూర్పగోదావరిజిల్లా జిల్లా అధ్యక్షుడు పైడిమళ్ల లక్ష్మణ్ రావు తెలిపారు. ఈ మధ్య కాలంలో ఆర్టిసి లో ఉన్న ఉద్యోగుల సమస్యలు, వారి ప్రమోషన్స్ విషయములో మరియు ఎస్సీ-ఎస్టీ ఉద్యోగుల పై జరుగుతున్న అవమానాలపై నిరంతరం పోరాటం జరుపుటకు జిల్లా వ్యాప్తంగా సమావేశాలు ఏర్పాటు చేసినట్లు ఆర్టీసీ ఎస్సీ-ఎస్టీ ఎంప్లాయ్ యూనియన్ అధ్యక్షులు లక్ష్మణ్ రావు తెలిపారు.

## మున్సిపల్ కోఆప్షన్ సభ్యునికి పారిశుద్ధ్య కార్మికుల సన్మానం

నూజివీడు, మే 11, ప్రజాపాలన ప్రతినిధి: నూజివీడులో మున్సిపల్ కో



ఆప్షన్ సభ్యులు రామిశెట్టి మురళీకృష్ణ కుమార్ కు పారిశుద్ధ్య కార్మికుల యూనియన్ ఆధ్వర్యంలో గురువారం ఘన సన్మానం చేశారు. మున్సిపాలిటీలలో 2020లో పెండింగ్లో ఉన్న హెల్త్ అలవెన్స్ ల చెల్లింపు, మృతి చెందిన కార్మికుల వారసులకు ఉపాధి కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ పారిశుద్ధ్య కార్మిక సంఘ నాయకులు ముత్యాల నాగేంద్రరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న 70 మున్సిపాలిటీలలో ఎక్కడ విడుదల కాని విధంగా మెడికల్ అలవెన్స్ లను నూజివీడులో మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు అందించడం పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు. మృతి చెందిన పారిశుద్ధ్య కార్మికుల స్థానంలో వారి వారసులకు ఉపాధి కల్పించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. నూజివీడు శాసనసభ్యులు మేక వెంకట ప్రతాప్ అప్పారావు, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ అబ్దుల్ రషీద్, మునిసిపల్ ఛైర్ పర్సన్ రామిశెట్టి త్రివేణి దుర్గ, కో ఆప్షన్ సభ్యులు రామిశెట్టి మురళీకృష్ణ కుమార్, మునిసిపల్ వైస్ చైర్మన్ పగడాల సత్యనారాయణ లు ఇందుకోసం అవిశ్రాంతంగా కృషి చేసి రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా పారిశుద్ధ్య కార్మికులకు పెండింగులోని మెడికల్ అలవెన్సులు అందించడంతోపాటు, మృతి చెందిన కార్మికుల వారసులకు ఉపాధి అందించడం పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చేబత్తిన నాగేశ్వరరావు, పంగిడమ్మ, అమ్ములు, భవాని లు పాల్గొన్నారు.

## ఎస్‌టిఓ కార్యాలయంలో ముమ్మరంగా ఈ కేవైసీ పనులు..!



మచిలీపట్నం టౌన్ మే 11 ప్రజాపాలన : బందరు ఎస్ టి ఓ రమేష్ కుమార్ పత్రికా ప్రకటనకు విశేష స్పందన లభిస్తోంది. నగరంలో నగరం చుట్టుపక్కల నుండి పెన్షనర్లు తమ ఈ కేవైసీని, ఆధార్ కి అనుసంధానం చేస్తూ సంబంధిత పత్రాలు ఆన్లైన్ చేయించడానికి గత రెండు రోజులుగా స్థానిక ఎస్ టి ఓ కార్యాలయానికి తండోపతండాలుగా పెన్షనర్లు విచ్చేయడం గమనార్హం. గురువారం దివ్యాంగుల సైతం తమ ఈ కేవైసీ నమోదు చేసుకుందుకు ఎస్ టి ఓ కార్యాలయానికి విచ్చేశారు. ఎస్ టి ఓ రమేష్ బాబు సూచనల మేరకు సిబ్బంది అత్యంత జాగ్రత్తగా పెన్షనర్ల యొక్క బయోడేటా, పిపీఓ నెంబర్, ఆధారంగా ఆధార్ నెంబర్ కి ఈ కేవైసీ ని అనుసంధానం చేస్తున్నారు. సిబ్బంది ఎంతో సమ్యమనంతో పెన్షనర్లకు తాగునీటి వసతి ఏర్పాటు చేశారు. వరుస క్రమంలో ఆయా పెన్షనర్ల యొక్క ఈ కేవైసీ నమోదు ప్రక్రియ ని వేగవంతం చేశారు. ఈ సందర్భంగా ఎస్టీవో రమేష్ కుమార్ మాట్లాడుతూ ఈ ప్రక్రియ మరో రెండు, మూడు రోజులు నిర్వహిస్తామని, అన్నారు. ఎవరైనా పెన్షనర్లు అనారోగ్యంతో గాని, లేవలేని స్థితిలో ఉన్న, 85 సంవత్సరములు పైబడిన పెన్షనర్ల ఇళ్ల వద్దకే తమ సిబ్బంది వెళ్లి ఈ, ఈ కేవైసీ ప్రక్రియని విజయవంతంగా పూర్తి చేస్తామని అన్నారు. ఈ కేవైసీ విషయంలో, పెన్షనర్లు ఎవ్వరూ ఆందోళన చెందవద్దని, 100% లక్ష్యంగా ఈ కేవైసీ పూర్తి చేస్తామని ఎస్ టి ఓ రమేష్ కుమార్ అన్నారు.




జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

## సంపాదకీయం

**శుక్రవారం 12, మే 2023**

# పాక్‌పై మనకు నైతిక ఆధిక్యం ఉన్నదా?

గతవారం గోవాలో జరిగిన షాంఘై కోపరేషన్ ఆర్గనైజేషన్ (ఎస్‌సిఓ) సమావేశ? స్థలిలో భారత్, పాకిస్థాన్ విదేశాంగ మంత్రులు కరచాలనాలు చేసుకున్నారు. చిరునవ్వుతో పలకరించుకున్నారు. తీరా సమావేశంలో ఒకరిపై ఒకరు తీవ్ర విమర్శనాస్త్రాలు సంధించుకున్నారు. ఆ తరువాత విలేఖరుల సమావేశాల్లో ఒకరిపై మరొకరు నిప్పుల వర్షం కురిపించుకున్నారు. గత పన్నెండేళ్లలో పాకిస్థాన్ విదేశాంగ మంత్రి ఒకరు మన దేశానికి రావడం ఇదే మొదటిసారి. ఇలా వచ్చిన పాక్ విదేశాంగ మంత్రి బిలావల్ భుట్టో ఇరు దేశాల మధ్య సంబంధాలను పునరుద్ధరించేందుకు ప్రయత్నించే బదులు మరింత ఆజ్యం పోసి వెళ్లారనడంలో సందేహం లేదు. జమ్మూ%--%కశ్మీర్‌లో 370 అధికరణ ఎత్తివేత, గుజరాత్ అల్లర్లు, బీబీసీ వీడియో మొదలైన అంశాలపై బిలావల్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. సీమాంతర ఉగ్రవాదాన్ని ఆయన పరోక్షంగా సమర్థించుకున్నారు. పాకిస్థాన్ గడ్డపై ఉగ్రవాదులకు శిక్షణను ఇవ్వడం గురించి కానీ, ముంబైపై ఉగ్రవాద దాడులకు పాల్పడ్డ దావూద్ ఇబ్రహీంను భారత్‌కు అప్పజెప్పడం గురించి కానీ బిలావల్ మాట్లాడలేదు. మోదీ హయాంలో ముస్లింలు అభద్రతకు గురికావడాన్ని ఆయన ప్రశ్నించారు. పైగా దౌత్య ప్రయోజనాలకు ఉగ్రవాద ఘటనలను ఉపయోగించుకోకూడదని హితవు చెప్పారు. బిలావల్ వాదనల్ని మన విదేశాంగ మంత్రి జైశంకర్ బలంగా తిప్పికొట్టాల్సి వచ్చింది. ఉగ్రవాద పరిశ్రమకు అధికార ప్రతినిధిగా బిలావల్ మాట్లాడుతున్నారని ఆయన విమర్శించారు. ఎస్‌సిఓలో పాకిస్థాన్ ఒక సభ్య దేశంగా ఉండడం వల్ల బిలావల్ భారత్‌కు రాగలిగారు కాని ఆయన పర్యటనకు అంతకంటే ఎక్కువ ప్రాధాన్యం లేదని జైశంకర్ స్పష్టం చేశారు. పాకిస్థాన్ విశ్వసనీయత ఆ దేశ విదేశీమారక ద్రవ్య నిల్వల కంటే వేగంగా క్షీణిస్తున్నదని ఆయన వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. ఉగ్రవాద బాధితులు ఉగ్రవాదాన్ని ప్రేరేపించే వారితో ఎలా చర్చిస్తారు? అని జైశంకర్ ప్రశ్నించారు. జైశంకర్ మాటల్లో వాస్తవం లేకపోలేదు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చి ఎనిమిది సంవత్సరాలైనప్పటికీ, జమ్మూ కశ్మీర్‌లో ఉగ్రవాద కార్యకలాపాలు ఆగడం లేదు. పాకిస్థాన్ ఏర్పడి 75 సంవత్సరాలు అయినప్పటికీ, అంతర్జాతీయంగా భారత్‌పై ఎలాంటి ఒత్తిడి లేనప్పటికీ ఇంకా ఆ దేశం కశ్మీర్ అంశాన్ని పట్టుకుని వ్రేళ్లాడడం, ఇంకా పాతవాదనలనే కొనసాగించడం అత్యంత విషాదకరం. కశ్మీర్ ప్రజల మనసులను చూరగొనేందుకు ఏమి చేయాలి, స్థానిక ముస్లింలను ఎలా విశ్వాసంలోకి తీసుకోవాలన్నది భారత ప్రభుత్వానికి సంబంధించిన విషయం. ఈ విషయంపై చర్చించేందుకు భారత ప్రజలకు పూర్తి హక్కు ఉన్నది. అలాంటి నైతిక అర్హత పాకిస్థాన్‌కు ఏ మాత్రం లేదు. మొదటి నుంచీ పాకిస్థాన్ ప్రభుత్వాధినేతలు, సైనికాధికారులు తమ దేశ ప్రయోజనాల కంటే ఎక్కువగా కశ్మీర్‌కు ప్రాధాన్యత నిచ్చారన్న విషయంలో సందేహం లేదు. పాకిస్థాన్ ఆరు దశాబ్దాల్లో ఎన్నడూ లేనంతగా తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయింది. ఇటీవల రంజాన్ సందర్భంగా ధరలు ఆకాశాన్ని అంటడంతో పేద ప్రజలు పిండి కొనేందుకు కూడా ఒకరినొకరు త్రోసుకున్నారు. పెట్రోల్, డీజిల్ స్టేషన్ల వద్ద ఇప్పటికీ పాకిస్థాన్ పొడవాటి క్యూలు కొనసాగుతున్నాయి. పాక్‌లో ఇప్పుడు ఒక నెల దిగుమతులకు మించి విదేశీ మారక ద్రవ్య నిల్వలులేవు. జీతాలు, పింఛన్లతో సహా బిల్లుల చెల్లింపులు నిలిచిపోయాయి. షరతులు సరిగా అమలు చేయకపోవడంతో ఐఎంఎఫ్‌తో కుదుర్చుకున్న రుణ ఒప్పందం గత నవంబర్ నుంచీ నిలిచిపోయింది. విచిత్రమేమంటే భారత్‌తో మూడు యుద్ధాలు చేసీ గుణపాఠాలు నేర్చుకున్నామని చెప్పిన పాక్ ప్రధాని షహబాజ్ షరీఫ్ కూడా కశ్మీర్ అంశాన్ని ప్రస్తావించారు. నిజానికి పాకిస్థాన్ మూలంగానే దక్షిణాసియా దేశాల సంఘం (సార్క్) కార్యకలాపాలు నిలిచిపోయాయి. భారతదేశంతో సత్సంబంధాలు పెట్టుకుంటే పాకిస్థాన్ కెన్యా నుంచి టీ పొడి, ఉజ్బెకిస్తాన్ నుంచి ఉల్లిగడ్డలు, చైనా, థాయిలాండ్, సింగపూర్‌ల నుంచి చక్కెర దిగుమతి చేసుకోవాల్సిన అవసరం ఉండేది కాదు. పాలు, టమాటాలు వంటి నిత్యావసర వస్తువుల ధరలు కూడా ఆకాశానికి అంటేవి కావు. పాకిస్థాన్‌ను ఆర్థిక సంక్షోభం నుంచి గట్టెక్కించేందుకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ చొరవ తీసుకోవచ్చని రీసర్చ్ అండ్ అనాలిసిస్ వింగ్ (రా) మాజీ ఛీఫ్ ఎఎస్ దులత్ అన్నారు. కాని పాక్ ప్రధాన పరిశ్రమ ఉగ్రవాదం అయితే ఆ దేశ రాజకీయ, సామాజిక ఆర్థిక సమస్యలు ఎలా పరిష్కారమవుతాయి అని విదేశాంగ మంత్రి జైశంకర్ ప్రశ్నించారు. ఆక్స్‌ఫర్డ్‌లో చదువుకున్న 34 సంవత్సరాల యువకుడు బిలావల్ కూడా పాక్ ప్రాధాన్యాలను మరిచి ఇప్పుడు మతం ప్రాతిపదికగా మాట్లాడడాన్ని బట్టి చూస్తే పాకిస్థాన్‌ను ఎవరూ కాపాడలేరన్న విషయం స్పష్టమవుతోంది.పాకిస్థాన్ విషాదమేమిటి? మతానికీ పాలనకూ మధ్య విభజన రేఖ గీసుకోలేకపోవడమే. 'మీరు ఏ మతానికీ, కులానికీ జాతికీ చెందినవారైనా కావచ్చు కాని ఒక దేశం పౌరులుగా మీ అందరికీ సమాన హక్కులున్నాయి' అని పాకిస్థాన్ సంస్థాపక అధ్యక్షుడు మహమ్మదాలీ జిన్నా అన్నారు. కాని ఆ మాటలను ఆయనే విస్మరించారు. ఇస్లాం రిపబ్లిక్ ఆఫ్ పాకిస్థాన్ పేరుతో తొలి ఇస్లామిక్ రాజ్యాన్ని స్థాపించాలని స్వప్నించిన జిన్నా, ఆయన అనంతర పాక్ ప్రభుత్వాధినేతలు తమ దేశాన్ని మధ్య యుగాల్లోకి తీసుకువెళ్లారు. ఇస్లాంలోని ఆధ్యాత్మిక స్వభావాన్ని విస్మరించి ఇతర మతస్థుల పట్ల ద్వేష భావాన్ని పెంచి పోషించారు. ఆధునిక పాకిస్థాన్ నిర్మాతల్లో ఒకరు, అంబేద్కర్‌తో పోల్చదగ్గ పాక్ తొలి న్యాయమంత్రి జోగేంద్రనాథ్ మండల్ దళితులపై ముస్లింల అత్యాచారాలను నిరసించినందుకు ఆయనపైనే అరెస్టు వారెంట్ జారీ అయింది. దీనితో ఆయన అప్పటి ప్రధాని లియాఖత్ అలీఖాన్‌కు తన రాజీనామా సమర్పించి భారతదేశానికి తిరిగివచ్చారు. పాకిస్థాన్‌లోని పంజాబ్ ప్రాంతంలో సిక్కులతో పాటు అనేకమంది మైనారిటీల ఊచకోత, వామపక్షాల అణిచివేత, హిందూ దేవాలయాల్లో ప్రతిమల విధ్వంసం అనేవి చారిత్రక వాస్తవాలు. 'కశ్మీర్‌ను పళ్లెంలో పెట్టి పాకిస్థాన్‌కు ఇచ్చినప్పటికీ భారతదేశంతో సంఘర్షించేందుకు మరో మార్గాన్ని పాక్ వెతికి ఉండేది. ఎందుకంటే కశ్మీర్ ఒక రోగానికి సంకేతం మాత్రమే. అసలు రోగం భారతదేశాన్ని ద్వేషించడం' అని జవహర్‌లాల్ నెహ్రూ లాంటి లౌకికవాది సైతం అన్నారు. నిజానికి పాకిస్థాన్‌లో జియాఉల్ హక్ హయాంలో మదర్సాలను జిహాదీ కేంద్రాలుగా మార్చినప్పటికీ అనేక మంది యువతీ యువకులు, ఆధునిక తరం మతాన్ని రాజకీయాలకు ఉపయోగించుకోవడాన్ని వ్యతిరేకిస్తున్నారు. పాక్‌లో ఇస్లామిక్ రాజ్యం తీరుతెన్నులను విమర్శిస్తూ కెనడాలో స్థిరపడ్డ పాకిస్థానీ దేశీయుడు తారెక్ ఫతే రాసిన పుస్తకాన్ని నాకు ఇస్లామాబాద్‌లో ఒక పాక్ జర్నలిస్టు బహూకరించారు. దురదృష్టకరమైన విషయం ఏమిటంటే కశ్మీర్ సమస్య పరిష్కారమైనా, న్యూఢిల్లీ%--% ఇస్లామాబాద్ సంబంధాలు మెరుగుపడ్డా, ప్రభుత్వ వ్యవస్థపై తమ పట్టు కోల్పోవడాన్ని పాక్ సైనికాధికారులు సహించలేరు. వంశపారంపర్య రాజకీయాలు సాగిస్తున్న భుట్టో, షరీఫ్ తదితరుల ఆధునిక భూస్వామ్య కుటుంబాలు ఈ సైనిక నియంత్రణకు భిన్నంగా వ్యవహరించలేవు. ఒక మతరాజ్యంగా విఫలమైన పాకిస్థాన్ అనుభవం చూసిన తర్వాత రాజకీయాలు, పాలన, మతంతో ప్రభావితమయితే ఎటువంటి దుష్పరిణామాలు ఏర్పడతాయో స్పష్టంగా కనిపిస్తోంది.

# మణిపూర్‌లో భయం గుప్పిట్లో బాధితులు..



ఆకాశాన్ని అతుక్కున్నట్టు కనిపించే ఎత్తైన కొండలు, పాతాళాన్ని చూస్తున్నట్టుండే అందమైన లోతైన లోయలు, ఆహ్లాదకరమైన వాతారణం అద్భుతమైన జంతుజాలం, విస్తారమైన వృక్షజాలం పూల కిరీటం ధరించిన మణిపూర్ లో నిత్యం దేశీయ, విదేశీ పర్యాటకులతో కళకళ లాడే రాష్ట్రంలో ఇళ్లకు కులంపేర్లు వేలాడదీసుకొని ఇంటిగేట్లకు భయం బొమ్మలు తగిలించుకొని, గుండెల నిండా ప్రాణ భయం దాచుకొని, నిర్మానుష్యమైన వాతావరణంలో కాలం గడుపుతున్నారు. ఇంతటి దుస్థితికి కారణాల లోతుల్లోకి తొంగిచూస్తే, మార్చి 27 వ తేదీన మణిపూర్ ఉన్నత న్యాయస్థానం తన పరిధులు దాటి ఒక ఉత్తర్వును జారీ చేసింది. షెడ్యూల్డ్ తెగల జాబితాలోకి "మైతే" కులం వారిని చేర్చాలని చేసుకున్న విజ్ఞప్తిని అంగీకరించే నివేదికను నాలుగు వారాలలోగ షెడ్యూల్డ్ తెగల జాబితాలో చేర్చడానికి తగిన సిఫారసు చేయాలని మణిపూర్ ఉన్నత న్యాయస్థానం ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ విషయమై మైతే కులం వారు కేంద్ర ట్రైబల్ మినిస్ట్రీని గతంలో సంప్రదించగా వారికి అనుకూలంగా రాష్ట్ర ప్రభుత్వానికి సిఫారసు చేసింది. ఆ దిశగా మణిపూర్ ప్రభుత్వం తగిన నివేదికను తయారు చేసింది. ఈ విషయాన్ని సవాల్ చేస్తూ హిల్ ఏరియాస్ కమిటి చైర్ పర్సన్ బీజేపీ మ్మెల్యే దింగన్గలుంగ్ గ్యాంగ్ మెయి సుప్రీమ్ కోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ విషయం మీద ఆల్ ట్రైబల్ స్టూడెంట్స్ యూనియన్ మణిపూర్‌తో పాటు ఇతర ఆదివాసీ సంఘాలు సంయుక్తంగా ఆదివాసీ సంఘీ భావ ప్రదర్శన మే నెల మూడవ తేదీన మణిపూర్ లో నిర్వహించాయి. ఆదివాసులు మైతే యుల మధ్య చెలరేగిన వివాదం అడవులు తగలబడినట్టు మణిపూర్ తో పాటు నాగాలాండ్, మిజోరాం, అస్సాం, సిక్కిం వంటి రాష్ట్రాలతో పాటు అనేక ప్రాంతాలలో ఈ సమస్య రగులుకుంటున్నది, మూడవ తేదీన జరిగిన హింస లో 60 మంది అమాయక ఆదివాసులు ప్రాణాలు కోల్పోయారని ముఖ్యమంత్రి బీరేంద్ర సింగ్ ప్రకటించారు. వందలాది ఆదివాసీ గ్రామాలు మంటల్లో కాలిపోతున్నాయి, వారు ప్రార్థించే రెండు వందల చర్చిలు ధ్వంసం చేయబడ్డాయి. వేలాదిమందికి గాయాలయ్యాయి, దాదాపు 50 వేల మంది వారి నివాసాలు వదిలిపెట్టాల్సి వచ్చింది. నాలుగు వేల ఇల్లు మంటల్లో బూడిదయ్యాయి. ఆదివాసీ స్థానం సంపాదించడం కోసం మైతే ఆధిపత్య కులం వారు చూపుతున్న ఒకే ఒక్క కారణం తక్కువ ప్రదేశంలో ఎక్కువమంది జీవించవలసి వస్తుంది, అత్యధిక ప్రదేశంలో అతి తక్కువ జనాభా నివసిస్తున్నారు, దీనివల్ల మయన్మార్, బంగ్లాదేశ్ చొరబాటు దారులు ప్రవేశించడం వల్ల దేశ అంతర్గత భద్రతకు ముప్పు ఉందని వారి వాదన. నివాస ప్రదేశం తక్కువగా ఉందని చెప్పి ఆధిపత్య జాతులకు ఆదివాసి హోదా ఇవ్వడం ఏ మాత్రము అంగీకరించదగినది కాదు. రిజర్వు ఫారెస్ట్ లోకి మైదాన ప్రాంతం వారి అనుమతులివ్వడమంటే కార్పొరేటీకరించడం, భూగర్భ వనరులు, జాతి సంపద వంటివి భావి తరాలకు కారువవుతాయి. దేశంలో సమతుల్య వాతావరణం దెబ్బతింటుంది. ఇప్పటికే మారిన గ్లోబల్ వార్మింగ్ వలన అకాల వర్షాలు, తుఫానులు, అతివృష్టి, అనావృష్టి పెరిగిపోతున్నది. ఇదొక దేశ సమస్యగా మారిపోతుంది. వ్యాపారులు చట్టాల లోని లొసుగులను తమకు అనుకూలంగా మార్చుకుంటారు.

దేశంలోని సుమారు ఆరు లక్షల గ్రామాలలో దళితుల నివాసాల చుట్టూ వందలాది ఎకరాల భూమి ఖాళీగా ఉంటుంది కానీ ఆధిపత్య కులం వారు అక్కడ ఇల్లు కట్టుకోరు. ఒక జాతి అంటే ప్రత్యేకమైన సంస్కృతి, భాష లేదా యాస చరిత్ర, కట్టుబాట్లు, ఆహారపు అలవాట్లు ఉంటాయి. ఆదివాసులకు కూడా వారి సంస్కృతి, సంప్రదాయాలు, సామాజిక వెనుకబాటుతనం, వేలాది సంవత్సరాలుగా ఆ అడవులు అరణ్యాలను నమ్ముకుని వాటిని కాపాడుకుంటూ జీవిస్తున్నారు. స్థలం సమస్య తలెత్తినప్పుడు సింగపూరు లాగ ప్రత్యామ్నాయాలు ఆలోచించాలి గానీ, ఏకంగా జాతి లోకి చొరబడటం వల్ల ఆ జాతి వారి యొక్క అస్థిత్వాన్ని దెబ్బతీయడమని పరిగణించాలి. మణిపూర్ లో మైతే , నాగ , కుకీ అనే జాతులు బలమైనవి, ఇంఫాల్ రాజధాని, తొమ్మిది జిల్లాలలో 40 లక్షల జనాభా వుంది, 60 మంది %మీరా%లు వున్నారు వీరిలో 40 మంది మైతే జాతి వారు వున్నారు. 1998 నుంచి నేటి వరకు మైతే జాతికి సంబంధించిన వారే మణిపూర్ ముఖ్యమంత్రి సీటులో పాలన సాగిస్తున్నారు, ప్రభత్వ రంగంలో 65 శాతం ఉద్యోగులు వీరే, రాష్ట్ర ఖజానాలో దాదాపు 70 శాతం నిధులు ఈ జాతి వారి అభ్యున్నతికే ఉపయోగించబడుతున్నది . కొండ ప్రాంతాలలో నివసిస్తున్న నాగాలు, కుకీలు వంటి వారికి చదువులు లేవు, మంచి నీరు దొరకవు ఇప్పటికీ పారే నీటితో గొంతు తడుపుకోవాలి. కట్టెలతో వంట చేసుకోవాలి, మహిళలకు కూడా స్నానపు గదులు, మూత్రశాలలు లేవు, ప్రభుత్వ యంత్రరంగంలో ప్రాతినిధ్యం అతి స్వల్పం, పాలనలో అత్యల్పం. మణిపూర్ రాజధాని నగరమైన ఇంఫాల్ ఇంఫాల్ ఈస్ట్- వెస్ట్, తోబల్, బిష్ణుపూర్ వంటి జిల్లాలో మైతే కులం హిందువులు 75 - 80 శాతం వున్నారు. వీరికి పాలనలో, యంత్రంగంలో వీరే అధికంగా ఉండడం వలన జాతి ప్రాధాన్యం గల ఈ రాష్ట్రంలో మైతే ల అవసరాలు మాత్రమే తీరుతున్నాయి, ప్రత్యేక దేశం భారత్ లో వేము ఉండమని స్వాతంత్రానికి పూర్వం నుండే పోరాడుతున్న మణిపురి మాట్లాడే మైతే లు నాగాలు, కుకీలు ఇతర ఆదివాసీ కులాల పట్ల చూపుతున్న జాతి వివక్ష , కుల భేదం, పరాయీకరణ లు అతి పెద్ద ఆత్మ గౌరవ సమస్యగా పరిగణించింది. ఇక పోతే మత వివక్ష తీవ్రంగా పెరుగుతున్నది. ఏప్రిల్ 3 వ తేదీ ఒక్క రాత్రి సుమారు 200 చర్చిలు ఖాళీ బూడిదగా మారాయి. ఈ పరిస్థితిని అదుపు చేయడానికి రాజ్యాంగంలోని ఆర్టికల్ 355 ను అనుసరించి రాష్ట్రాన్ని కేంద్రం చేతుల్లోకి తీసుకుంది. క్రైస్తవులు మెజారిటీ గా వుండే ఈశాన్య రాష్ట్రాలలో కూడా మత వివక్ష ఎక్కువే, అస్సాం, అరుణాచల్ ప్రదేశ్, మేఘాలయ, మిజోరాంలలో చర్చిలు నిర్మాణం చెయ్యకుండా అడ్డుకున్నారు, ప్రార్థనలు జరపకుండా నిరోధించారు. చర్చిలకు వెళ్లే ఆదివాసులకు ST హోదా తొలగించాలని కొన్ని సంస్థలు ఆదివాసులకు వ్యతిరేకంగా పనిచేస్తున్న సందర్భాలు అనేకం వున్నాయి. ఇకపోతే, ఏదైనా ఒక కులం వారిని ST జాబితాలో తొలగించడం లేదా కలపడం చెయ్యాలంటే రాజ్యాంగం లోని ఆర్టికల్ 342 ప్రకారం గవర్నర్ల సహకారంతో, నోటిఫికేషన్ విడుదల చేసి రాజ్యాంగ బద్ధంగా రాష్ట్ర పతి చెయ్యాలి, రాష్ట్రపతి కి గల అధికారాలను భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ మీడియా సమావేశంలో వెల్లడించారు. ఈ ప్రక్రియతో సంబంధం లేకుండా కేంద్ర గిరిజన శాఖ సిఫారసు మేరకు, ముఖ్యమంత్రి నివేదిక రూపొందించడం, హై కోర్టు ఆర్డర్ వేయడం అన్నీ ఆధిపత్య కులాలకు అనుకూలంగా జరిగిపోతున్నాయి. రాజ్యాంగంతో సంబంధం లేకుండా, రాజకీయ పార్టీల కను సన్నల్లో జరుగుతున్నాయని చెప్పడానికి ఇదొక పెద్ద ఉదాహరణ. కేంద్ర రాష్ట్రాలలో భారతీయ జనతా పార్టీ అధికారంలో ఉండడం వలన జాతి వివక్ష - మత విద్వేషం మితి మీరి పోతున్నది. మైతే జాతి కి చెందిన మణిపూర్ ముఖ్య మంత్రి బీరేంద్ర సింగ్ కుల పక్షపాతంతో వ్యవహరించడం, ప్రభుత్వ ప్రేరేపిత నిర్మాణాత్మక హింసను ప్రోత్సహిస్తున్నారని అన్ని వర్గాలు ఆరోపిస్తున్నాయి. ఇప్పుడు జరుగుతున్న హింసాకాండకు, మారణ హోమానికి బీరేంద్ర సింగ్ బాధ్యత వహించాలని మానవ హక్కుల, ఆదివాసీ హక్కుల సంఘాలు పట్టుపడుతున్నాయి.క్రైస్తవులు అధికంగా జీవించే చురచందపూర్ జిల్లాలో "కనబడితే కాల్చివేత ఉత్తర్వు" లిచ్చిన ప్రభుత్వం వారి అణచి వేతకు తీసుకున్న కఠిన మైన చర్యగా కనబడుతున్నది. అసమ్మతులు, అసంతృప్తులతో కూడిన ప్రజా ఉద్యమాలు పెల్లుబికినప్పుడు చర్చల ద్వారా పరిష్కారం చూపడం ప్రభుత్వాలు చెయ్యవలసిన పని అందుకు రాజ్యాంగం వున్నది. మణిపూర్ విషయంలో ఆర్టికల్ 371 సి ప్రకారం కమిటీ నియమించి తగిన పరిష్కారం చూపవచ్చు,ప్రజల మధ్యన, జాతుల మధ్యన పరస్పర గౌరవం ఇచ్చి పుచ్చు కోవడం వంటి పద్ధతుల మీద అవగాహన పెంచడం వారి జీవితంలో ఒక భాగం చెయ్యడం వంటి మంచి పద్ధతులు ప్రవేశపెట్టాలి. అధికారం చేతిలో వున్నదని ప్రజల అభీష్టాలను పట్టించుకోకుండా, దేశ స్వాతంత్ర సందర్భంలో చేసుకున్న ఒప్పందాలను నీరుగార్చి తీసుకుంటున్న నిర్ణయాలు దేశ అంతర్గత భద్రతకు ముప్పు తెస్తాయన్న విషయం విస్మరించరాదు. దేశం కోసం కాకుండా, నిన్న కాశ్మీరీ పండిట్లకోసం, నేడు మణిపురి" మైతే" బ్రాహ్మణుల కోసం రేపు మరొకరికోసం అందులో మతం పార్శ్వం ప్రధాన కేంద్రంగా ఉండటం దేశ భవిష్యత్తుకు నష్టం కట్టబెడతాయి. కాబట్టి మణిపూర్ గాయాలపై కారం చల్ల కుండా మచ్చలతో సహా పూర్తిగా నయం చేసే చర్యలు తీసుకోవడం సరిహద్దు రాష్ట్రాలలో ఇటువంటి పద్ధతులకు బాటలు వేస్తే దేశానికి రక్షణ కవచం తొడుగుతున్నట్టే.



**పులుగుజ్జు సురేష్ , అధ్యక్షులు**

## చీకటి




క్రమక్రమంగా ఆక్రమిస్తోంది చీకటి
ఒక పథకం ప్రకారమే బయల్దేరిన చీకటి
దేశమంతా విస్తరిస్తోంది!
మన అస్తిత్వాల మీద
చారిత్రక మూలాల మీద
నల్ల మబ్బుల్లా కమ్ముకుంటోంది
చీకటిని చింతిస్తూ కూర్చుంటే
దీపం వెలగదని తెలిసే
పద్దెనిమిది వందల మంది యోధులు
నిరసన పత్రాలను వెలుగు బాణాలుగా
సంధించి వదిలారు
అయినా ఉప్పొంగిన కెరటాల్లా
దూసుకొస్తున్న చీకటి
మన జ్ఞాననేత్రాలను పెకలించి
అజ్ఞానంలోకి విసిరేసే పెనుచీకటి
దేశమంతా చీకట్లో తచ్చాడే రోజు
ఎంతో దూరంలో లేదనిపిస్తోంది

చారిత్రక సత్య పాఠాలను వదిలేసి
సరికొత్తగా చీకటి పాఠాలను వల్లె వేసే
అంధ ప్రపంచమొకటి పొడుచుకొస్తోంది
ఈ చీకటిని ఛేదించాలంటే
పద్దెనిమిది మంది యోధులతోపాటు
ప్రతి పౌరుడూ ఒక కాంతి ఖడ్గం
కావాల్సిందే
చీకటిని కడిగేసే వెలుగు కాగడాలు
ధరించి
నింగీ నేలంతా కదం తొక్కాల్సిందే
దేశం దారితప్పి చీకట్లో కలవకముందే
కళ్లు తెరిచి కాంతికిరణాలమవ్వాల్సిందే!

**- చిత్తలూరి**

## మాట మంచిదే .. కానీ..?



ఆ మాట మంచిదే
ఆత్మహత్యలాపితే
దెబ్బ తిన్న కుర్రకారు
ఎమోషన్లలో మోషన్
ఆపితే కౌన్సెలింగ్ ఓకె
ఒక ప్రాణం మిగిలినట్టే
ఒక దీపం నిలిపినట్టే!

ఆత్మహత్యలన్నింటికీ
కౌన్సిలింగే హోల్డింగా?
అయితే ఏ కౌన్సిలింగుతో
ఆకలి చావును ఆపగలవు
ఇంకెలాంటి కౌన్సెలింగుతో
బ్యాంకు అప్పు వసూళ్ళకు
వీధిన పడేసిన రైతు పరువు
ఆత్మహత్య నాపగ ఓదార్చగలవు
కడుపు నిండని చెమట జీవులు
పనుల కోసం పరాయి ఊళ్ళకెళ్ళి
బతక (బతుకు) లేక ఉరి దారి పడితే
ఏ కౌన్సెలింగుతో దారి చూపగలవు?

కోట్లు మింగి ఎగ్గొట్టిన కార్పొరేటుకు
విదేశీ పరుగు వీసాల కౌన్సెలింగా
కష్టంతో జాతి ఆకలాపే శ్రములకు
వీధివసూళ్ళ ఉరితాళ్ళ ఊరేగింపా?

మాట మంచిదే కదా అంటూ
అన్నింటికీ అదే మం(చి)దనడం
పాలక విధాన హత్యలు దాచేసి
ఆత్మహత్యను బూచీ చేయడమేగా!
('ఆత్మహత్యల నిరోధంలో మీడియాదే
కీలక పాత్ర' అని
ఓ అధికారి ఉపదేశం చదివాక)

**- ఉన్నం వెంకటేశ్వర్లు**

## రాష్ట్ర ప్రభుత్వంపై ప్రజా చార్జిషీటు: కొండిశెట్టి వెంకట రమణయ్య




పామూరు ప్రజాపాలన ప్రతినిధి: : రాష్ట్ర వైసీపీ ప్రభుత్వం పై చార్జిషీట్ దాఖలు చేయాలని రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు సోము వీర్రాజు బిజెపి ప్రకాశం జిల్లా అధ్యక్షుడు పి వి శివారెడ్డి ఆదేశం మేరకు కనిగిరి నియోజకవర్గ గురువారం పామూరు మండలంలో అసెంబ్లీ కన్వీనర్ కొండిశెట్టి వెంకట రమణయ్య ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు జాజం చిన్న సుబ్బయ్య అధ్యక్షతన ప్రజా చార్జిషీట్ కార్యక్రమం నిర్వహించారు.అసెంబ్లీ కన్వీనర్ కొండిశెట్టి వెంకట రమణయ్య మాట్లాడుతూ రివర్స్ టెండర్ల తో వైసీపీ ప్రభుత్వం పాలన ప్రారంభంచి భూకబ్జా లతో .ఎన్నికల మందు లెక్కలేనన్ని వాగ్దానాలు చేసి అధికారం లోకి వచ్చాక వాగ్దానాలు మాట దేవుడు ఎరుక రాష్ట్రాన్ని మాత్రం అప్పులు పాలు చేసిన ఈ ప్రభుత్వాన్ని ఛార్జిషీట్ దాఖలుతో ప్రజల మందు దోషిగా నిలబెట్టాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు.సంస్కృతి, సంప్రదాయాలపై దాడులు,తెలుగు భాషను తొలగించే కుట్రలు ఈ ప్రభుత్వ నైజంగా కనబడుతుందని వికంద్రీకరణ పేర్లతో అన్ని శాఖలను కంద్రీకర్జంచే కుట్రకు నాంది పలికే ప్రయత్నము చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కొప్పరపు వెంకట సుబ్బారావు ,శక్తి కేంద్ర ప్రముఖ పాడే అరవింద్ ,దేవిశెట్టి పవన్ కుమార్ ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు టి మున్న, సుంచు కొండయ్య, బొంతల అజరత్ కుమార్, పందిటి శ్రీనివాసులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వివాహానికి హాజరైన బిఆర్ఎస్ నాయకులు సురేష్ మహరాజ్



జోగులాంబ ప్రజాపాలన ప్రతినిధి: గద్వాల జిల్లాకు చెందిన బిఆర్ఎస్ నాయకులు సురేష్ మహరాజ్ కర్నూల్ పట్టణంలోని శ్రీ శ్రీనివాస మందిర కళ్యాణ మండపం నందు వివాహానికి హాజరయ్యారు. తెలుగు మాదన్న ఆహ్వానం మేరకు తన కుమారుని వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నూతన వధూవరులు యుగంధర్ బాబు, మోక్షితలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బంధుమిత్రులతో ముచ్చటించి వారి బాగోగులను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది మధుసూదన్, వెంకటేష్ తదితర బంధుమిత్రుడు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్



గుర్రంపోడ్: ప్రజాపాలన ప్రతినిధి: గుర్రంపోడు మండలం పల్లిపహాడ్ సర్పంచ్ బద్రి యాదయ్య కుమారుడు నవీన్ కుమార్ వివాహ మహోత్సవం గురువారం దర్వేశి పురం శ్రీ రేణుకా ఎల్లమ్మ సన్నిధిలోని శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ నందు జరిగినది. ఈ వివాహ వేడుకకు శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, నాగార్జునసాగర్ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ జిల్లా ఎంపీపీల ఫోరం అధ్యక్షుడు మంచికంటి వెంకటేశ్వర్లు తో కలిసి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు వెలగపూడి కరుణాకర్ రావు,వైస్ ఎంపీపీ వజ్జ రామేశ్వరి ధనుంజయ,పీఏసీఎస్ చైర్మన్ ఆవుల వెంకన్న యాదవ్,బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గజ్జెల చెన్నారెడ్డి,ప్రధాన కార్యదర్శి రామగిరి చంద్రశేఖర్ రావు,ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు దోటిచంద్రమౌళి,మాజీ వైస్ ఎంపీపీ పూల సత్యనారాయణ, సర్పంచులు కేసాని యాదగిరి రెడ్డి,చాడ చక్రవర్తి,వడిత్య రజిత నాగరాజు, మర్రి అనిత సైదులు,మండలి దీప రాములు,బొమ్ము బాల మల్లయ్య, మండల బీఆర్ఎస్ నాయకులు భాషపాక యాదయ్య,యాదగిరి రావు,మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ సిరాజ్,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి: వెలగపూరి కరుణాకర్ రావు



గుర్రంపోడ్:ప్రజాపాలన ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు వెలగపూరి కరుణాకర్ రావు అన్నారు .గురువారం మండలంలోని బొల్లారం గ్రామంలో ఏర్పాటు చేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు దళారులను నమ్మి మోసపోకుండా తాము పండించిన పంటను ఐకేపీ కొనుగోలు కేంద్రాలలో విక్రయించి సరైన మద్దతు ధరను పొందాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ ఆవుల వెంకన్న యాదవ్,బీఆర్ఎస్ నాయకులు వెలగపూరి రాంబాబు రావు,సర్వర్,జంగాల చిన్న జంగయ్య,వల్కి మోహన్ బాబు, నాగటి జయరాజు,బైరు శంకర్,కామల్లరాములు,శివ,నజీర్ పాల్గొన్నారు.

# ఎన్నో ఆటు పోట్లను ఎదుర్కొన్న బందరు పోర్టు !!







మచిలీపట్నం, ప్రజాపాలన ప్రతినిధి: బందరు పోర్టుకు శతాబ్దాల చరిత్ర ఉంది. మచిలీపట్నం పురాతన కాలంలో ముఖ్యమైన ఓడరేవుగా విరాజిల్లింది. శాతవాహనుల కాలం నుండే సముద్ర వాణిజ్యం ఈ ప్రాంతం నుంచి కొనసాగింది. సముద్రాధిపత్యానికి తార్కాణంగా రెండు తెరచాపలు చుక్కాని గల నౌకలు గల ప్రత్యేక నాణెన్ని వశిష్ఠపుత్ర శ్రీ పులమావి పాలనలో జారీ కాబడిన నేపథ్యం చరిత్రలో లిఖించబడింది. మసూలీపటాం ఓడ రేవు నుండి పర్షియన్ గల్ఫ్ ఓడరేవులతో నౌకా వ్యాపారం 1590 -1670 మధ్యకాలంలో భారతదేశ తూర్పు తీరపు ప్రాంతపు చేనేత/అద్దకం/కలంకారీ దస్తులకు ఆనాటి కాలం నుండి పర్షియా దేశాల్లో మంచి గిరాకీ ఉండేది. తూర్పు తీరంలో తొలి వ్యాపార కేంద్రాన్ని ఆంగ్లేయుల ఇక్కడే ఏర్పాటు చేసుకున్నారు. డచ్, పోర్చుగీసు వారు కూడా మచిలీ పట్నాన్ని వ్యాపార స్థావరంగా మార్చుకున్నారు. నౌకా వ్యాపారం లో నాడు అగ్రగామిగా, దక్షిణ భారతదేశంలోనే ముఖ్య ఓడరేవు ప్రాంతంగా విరాజిల్లుతున్న బందరు 1864 నవంబర్ 1 వ తేదీన సంభవించిన ఉప్పెన సముద్ర కెరటాలు 13 అడుగుల ఎత్తున ఎగసిపడి, 780 చదరపు మైళ్ళ పరిధిలో ఆ ఉప్పెన ప్రాణ, ఆస్తి తీవ్ర నష్టం కల్గించింది. సముద్ర తీరంలో భారీగా ఇసుకమేటలు వేయడంతో నాటి నుండి బందరు నౌకాయానానికి చరమగీతం పాడినట్లయింది. ఓడల రాకపోకలు మహా కష్టమైంది. ఆ ఇసుకమేటలు బందరు పోర్టుకి శాపంగా మారి తద్వారా బందరు అభివృద్ధి అప్పటి నుండి క్రమేపి కుంటుపడిందని చెప్పవచ్చు. 1979 వరకు మచిలీ పట్నం పోర్టు నుంచి యూరియా దిగుమతి తదితర కార్యకలాపాలు జరుగుతూ ఆ తరువాత కాలక్రమం లో అది కనుమరుగై పోయింది. కృష్ణాజిల్లా ప్రజల చిరకాల వాంఛ బందరు పోర్టు. 2004 ఎన్నికల అనంతరం నాటి మచిలీపట్నం శాసనసభ్యులు పేర్ని వెంకట్రామయ్య(నాని) ఆనాటి ముఖ్యమంత్రి డా. వైయస్ రాజశేఖర రెడ్డిని కలసి మచిలీపట్నం పోర్టును యాంకరైజ్ పోర్టుగా అభివృద్ధి చేయాలని అభ్యర్థించారు. నాటి ముఖ్యమంత్రి డా. వైయస్ రాజశేఖర రెడ్డి ఈ విషయమై స్పందించి యాంక రైజ్ పోర్టు వలన అభివృద్ధి అంతంత మాత్రమేనని, మచిలీపట్నం పోర్టును డీప్ వాటర్ పోర్టుగా మార్చుదామని ఆయనే స్వయంగా తెలిపి, కృష్ణాజిల్లా నూతన అభివృద్ధికి బీజం వేశారు. అంతేకాక నాటి ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శికి ఫోన్ చేసి మచిలీపట్నం పోర్టు డీప్ వాటర్ పోర్టు అధ్యయ నానికి ఆహ్వానించ మని ఆదేశాలి చ్చారు. ఫీజుబుల్టీ రిపోర్టులో పోర్టు నిర్మించవచ్చా, లేదా అనే సర్వే రిపోర్టు 2004 నవంబర్ నెలలో ఈ ప్రక్రియ పూర్తయింది. అనంతరం ఎల్అండ్ టీ ర్యాంపో మచిలీపట్నం పోర్టు నిర్మించడానికి అనుకూలమైన పరిస్థితులు ఉన్నాయని, ఎటువంటి అభ్యంతరం లేని ప్రాంతమని వారు నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. వెనువెంటనే డా. వైయస్ రాజశేఖర రెడ్డి 2005 లో మచిలీపట్నం పోర్టు నిర్మాణానికి టెండర్లను పిలిచారు. 2008, ఏప్రిల్ 23వ తేదీన మచిలీపట్నం పోర్టుకు సీఎం రాజశేఖరరెడ్డి శంకు స్థాపన చేశారు. 2009 అసెంబ్లీ ఎన్నికల తరువాత అధికారంలోకి వచ్చిన వెంటనే మచిలీపట్నం పోర్టును చిత్తశుద్ధితో పూర్తిచేస్తానని యావత్ కృష్ణాజిల్లా ప్రజలకు డా. వైయస్. రాజశేఖరరెడ్డి నాటి అసెంబ్లీ ఎన్నికల్లో వాగ్దానమిచ్చారు. అనంతం నిర్మాణ బాధ్యతలు తీసుకున్న కంపెనీకి మూలాధారమైన మాతృసంస్థ ఆర్థిక పరమైన ఇబ్బందులతో పలు ఒడుదుడుకులను ఎదుర్కొంది. దురదృష్ట వశాత్తు 2009 సెప్టెంబర్ 2వ తేదీన ప్రియతమ ముఖ్యమంత్రి డా. వైయస్.రాజశేఖర రెడ్డి ఆకస్మికంగా మరణించడంతో మచిలీపట్నం పోర్టు పనులు ఆశించిన స్థాయిలో ముందుకు సాగలేదు.

## ఇసుక అక్రమ రవాణాన్ని అడ్డుకోండి



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి: ఇసుక అక్రమ రవాణాన్ని అడ్డుకోండి అంటూ జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ జిల్లా ఉపాధ్యక్షులు సుధీర్ బద్దిపూడి తమ కార్యవర్గంతో ఎమ్మార్వో గారికి మైనింగ్ డిపార్ట్మెంట్ కి మరియు జలవనరుల శాఖ ఎస్సీ గారికి వినతిపత్రం ఇచ్చారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...కోవూరు నియోజకవర్గంలో ఒక వైపు నుంచి గ్రావెలు మరోవైపు నుంచి ఇసుక అక్రమంగా కిలోమీటర్ల మేర 30 అడుగులలో పైబడి అక్రమంగా కోట్లాది రూపాయల సంపద అక్రమ రవాణా జరుగుతుంది.రానున్న తర్వాత ఒక గంపడు గ్రావెల్ ఇసుక దొరికే పరిస్థితి ఉండదు ఏమో అనిపిస్తుంది.వైసీపీ నాయకులకు తలొగ్గి పనిచేస్తున్న అధికారులు అందరికీ ఒకటే చెబుతున్నా ఈ ప్రభుత్వం ఎనిమిది నెలలకు మించి నిలబడదు రానున్న ప్రభుత్వాలకి మీరు సమాధానం చెప్పవలసి వస్తుంది. వారి అక్రమ సంపాదనకు మీరు సాక్షులుగా నిలవద్దు. ఈ రోజు ఉదయం జమ్మిపాలెం వద్ద అధికారులు తనిఖీ చేసే గంట వదిలేసి యదేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా కొనసాగుతుంది.ఈ విషయమై జల వనరుల శాఖ ఎస్సీ గారిని ఎమ్మార్వో గారిని మరియు మైనింగ్ డిపార్ట్మెంట్ ని సంప్రదించడం జరిగింది.ఒకసారి ఆ ప్రాంతాన్ని సందర్శించి ఇది ప్రజా ఉపయోగాలు కోసం సేకరించినదా లేదా అక్రమంగా తరలిపోతుందా విచారణ చేపట్టి దోషం శిక్షించాల్సిన పరిస్థితి ఉందని తెలియజేశారు. సరైనా అనుమతులు చూపకుండా జగన్ ఇళ్లకు తోలుతున్నామని చెప్పినా..ఆయా ప్రదేశాల్లో ఇసుక అవసరత లేకపోయినప్పటికీ రోజూ లెక్క లేనన్ని ట్రాక్టర్ల తో అక్రమ రవాణా వలన స్థానికులకు ఇసుక గ్రావెల్ అందని పరిస్థితి. సామాన్యుడు ఇల్లు కట్టుకోవాలన్నా వాళ్ళు అవసరాలకి గ్రావెల్ ఇసుక దొరికే పరిస్థితి లేదు. మాఫియా మహమ్మారిని వీలైనంత త్వరగా కట్టడి చేయాలి లేనియెడల జనసేన పార్టీ తరఫున ఆందోళన చేపట్టి కోట్ల రూపాయల ప్రజాధనం దుర్వినియోగం కాకుండా చూడటమే కాకుండా రేపు మాపు వచ్చే వరదల నుంచి కూడా గ్రామాల కాపాడాల్సిన అవసరతను తెలుపుతూ అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్,ఉపాధ్యక్షులు సుదీర్ బద్దపూడి,జిల్లా కార్యదర్శి ప్రశాంత్ గౌడ్,సిటీ కార్యదర్శి హేమచంద్ర యాదవ్, సిటీ నాయకులు షాజహాన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై వైసీపీ ప్రభుత్వం పై ఛార్జ్ షీట్ దాఖలు చేసిన కోడుమూరు నియోజకవర్గం ఇంచార్జి మీసాల ప్రేమ్ కుమార్



విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి: భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ ఆదేశాల మేరకు కోడుమూరు తహసీల్దార్‌కి అందజేశారు. వైసిపి ప్రభుత్వం ఎన్నికల ముందు లెక్కలేనన్ని వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చాక, ఏ ఒక్క వాగ్దానం నెరవేర్చక పోగా దాడులు,భూకబ్జాలు, రౌడీయిజం, గుండాయిజంతో పాలన కొనసాగిస్తున్న వైసీపీ...వైసిపి ప్రజా వ్యతిరేక పాలనకు భారతీయ జనతా పార్టీ చార్జిషిట్ చేయాలని రాష్ట్ర పార్టీ నిర్ణయించడం జరిగింది..ఇందులో భాగంగా కోడుమూరు నియోజకవర్గం కేంద్రంలో స్థానిక ఎమ్మార్వో ఆఫీస్ కార్యాలయం ఆవరణలో టెంట్ వేసి ప్రజల నుండి అభియోగ పత్రాలను స్వీకరించారు. ప్రేమ్ కుమార్ గారు మాట్లాడుతూ కోడుమూరు మండలం లోని సమస్యల లైన సమ్మర్ స్టోరేజ్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, వంటి వాటిపై వైసీపీ ప్రభుత్వ నాయకులు ఎమ్మెల్యే అయినాక హామీ ఇచ్చి ఇప్పటికి నెరవేర్చలేని పరిస్థితి, అయినందున వారిపై కూడా ఛార్జిషీట్ వేసాము అని వివరించారు అలాగే భవిష్యత్లో ఏ పార్టీ అయినా పార్టీ నాయకులు అయిన ప్రజలకు దొంగ హామీలు ఇస్తే భారతీయ జనతా పార్టీ సహించబోదని, ఇలాంటి ప్రభుత్వాల కళ్ళబొల్లి కబుర్ల నిర్మూలనకు ఇలాంటి కార్యక్రమాలు పెద్ద సంఖ్యలో నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం కోడుమూరు నియోజకవర్గం కన్వీనర్ సద్దల మధు కిషోర్ గారి ఆధ్వర్యంలో కోడుమూరు మండల అధ్యక్షులు సల్వాడి సురేంద్ర అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో కోడుమూరు మండల బీజేవైఎం ఉపాధ్యక్షులు సూర్య ప్రతాప్ నాయుడు, కర్నూల్ మండల ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి పీక్కిలి యమలేష్, కర్నూల్ మండల నాయకులు ఎల్లప్ప మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మునిసిపల్ పాఠశాలలు విలీనంపై హైకోర్టు స్టే

అమరావతి: ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో జగన్ సర్కార్‌కు ఎదురుదెబ్బ తగిలింది. మున్సిపల్ పాఠశాలలను పాఠశాల విద్యాశాఖలో విలీనం చేస్తూ ప్రభుత్వం ఇచ్చిన జీవోపై హైకోర్టు స్టే విధించింది. రాష్ట్ర ప్రభుత్వ గతేడాది జూన్‌లో మున్సిపాలిటీ పరిధిలోని పాఠశాలల పర్యవేక్షణను పాఠశాల విద్యాశాఖకు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు జీవో 84ను విడుదల చేసింది. అయితే ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ మన్సిపల్ టీచర్స్ ఫెడరేషన్ (ఎంటీఎఫ్) అధ్యక్షులు రామకృష్ణ ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. మునిసిపల్ పాఠశాలల పర్యవేక్షణ, నిర్వహణను పాఠశాల విద్యా శాఖ స్వాధీనం చేసుకున్నప్పటి నుంచి తమ సమస్యలు పెరిగాయని ఎంటీఎఫ్ నాయకులు వాపోతున్నారు. అయితే ఎంటీఎఫ్ అధ్యక్షులు రామకృష్ణ దాఖలు చేసిన పిటిషన్‌పై ఈరోజు హైకోర్టులో విచారణ జరిగింది. ఈ క్రమంలోనే మున్సిపల్ పాఠశాలలను పాఠశాల విద్యాశాఖలో విలీనం చేస్తూ ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వులపై హైకోర్టు స్టే విధించింది.

## అపర్ణేశ్వరిని అభినందించిన జనసేన నాయకులు జ్యోతుల శ్రీనివాస్..



గొల్లప్రోలు, ప్రజాపాలన ప్రతినిధి: :గొల్లప్రోలు మండలం దుర్గాడ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పదో తరగతి పరీక్షలలో మండలస్థాయిలో ద్వితీయర్యాంకు,దుర్గాడ హైస్కూల్ స్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించిన విద్యార్థినీ పిడుము అపర్ణేశ్వరిని జనసేన నాయకులు,సాయిప్రియ సేవాసమితి అధ్యక్షులు జ్యోతుల శ్రీనివాసు గురువారం అభినందించారు.ఈ సందర్భంగా పిడుము ఆపర్ణేశ్వరికి పూవ్వులబోకెను అందించి,శాలువాతో సంత్కారించి 2000/-రూపాయిల నగదును బహుకరించారు.అనంతరం విద్యార్థిని తండ్రిని, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి.లక్ష్మణ స్వామిని శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా జ్యోతుల శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూ.. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థిని,వారి తల్లిదండ్రులను,చదువు చెప్పిన ఉపాధ్యాయులను సత్కరించవలసిన భాద్యత మన అందరి పైన ఉన్నదని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పిఠాపురం జనసేన నాయకులు అల్లం కిషోర్,జ్యోతుల వాసు,కోలా నాని,కీర్తి చిన్నా,జీలకర్ర బాను,నేమాల కన్నా, ఉపాధ్యాయిని పి.రాజ్యలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.


## వివాహ నిశ్చితార్థ వేడుకకు హాజరైన మంచికంటి వెంకటేశ్వర్లు



గుర్రంపోడ్:ప్రజాపాలన ప్రతినిధి: గుర్రంపోడు మండలం చామలేడు బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు, నాగార్జున సాగర్ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ అనుచరుడు వగిళ్ల రమేష్-కళ్యాణి ల వివాహ నిశ్చితార్థ వేడుక గురువారం చండూరు మండలం కస్తాల గ్రామంలో వధువు స్వగృహం నందు జరిగినది.ఈ వివాహ నిశ్చితార్థ వేడుకకు జిల్లా ఎంపీపీల ఫోరం అధ్యక్షుడు మంచికంటి వెంకటేశ్వర్లు హాజరై కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గజ్జెల చెన్నారెడ్డి,ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు దోటి చంద్రమౌళి, మండల బీఆర్ఎస్ నాయకులు దాసరి యాదయ్య,సంగం వెంకటేష్,ఆవుల రాంబాబు, గణేష్,యాలాద్రి తదితరులు పాల్గొన్నారు.

## ప్రియుడి గొంతు కోసి చంపేసిన ప్రియురాలు




గోకవరం ప్రజా పాలన మే 11: ప్రేమ పేరుతో మోసం చేసాడని ప్రియుడు గొంతుని కత్తి పీటతో కోసి చంపేసిన ప్రియురాలు గోకవరం మండలం తిరుమాల పాలెం గ్రామంలో తీవ్ర సంచలనం కలిగించింది. రంపచోడవరం మండలానికి చెందిన దివ్య గోకవరం మండలం తిరుమల పాలెం గ్రామానికి చెందిన ఓమ్మి నాగ శేషు ప్రేమించుకుంటున్నారన్నారు. నాగ శేషు దివ్య ను ప్రేమ పేరుతో మోసం చేశాడని అనుమానించి కత్తిపీటతో నాగశేషు ను హతమార్చినట్లు స్థానికులు పోలీసులు చెప్తున్నారు. ప్రియుడిని హత్య చేసిన ప్రియురాలు పోలీసులు అదుపులోకి తీసుకోవడంతో పాటు హత్యకు ఉపయోగించిన కత్తిపీటను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## రామవరం గ్రామంలో ప్రకృతి వ్యవసాయంపై రైతులకు సూచనలు



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి :రామవరం గ్రామం లో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఆధ్వర్యంలో 50 ఎకరాలు కంపాక్ట్ బ్లాక్ లో పి ఎమ్ డి ఎస్ వేయడం జరిగింది. పి ఎమ్ డి ఎస్ అనేది వాతావరణంలోని తేమ మరియు కనిష్ట వర్షపాతాన్ని ఉపయోగించి రుతుపవనాల ప్రారంభానికి ముందు ఒక భూమిలో కనీసం 9 నుండి 30 రకాల విత్తనాలను విత్తడం ద్వారా వేసవి కాలంలో రైతులు చేపట్టే కార్యక్రమం .సాంప్రదాయకంగా రైతులు తమ పొలాలు భూములను రబీ మరియు ఖరీఫ్ పంటల మధ్య నీటిపారుదల సౌకర్యాలు లేని కారణంగా బీడుగా వదిలేవారు. అటువంటి పరిస్థితిని అధిగమించడానికి, రైతులు (ఏ పి సి న్ ఎఫ్)లి క్రింద అభివృద్ధి చేయబడిన పి ఎమ్ డి ఎస్ మోడల్‌కు ప్రాధాన్యతనిచ్చారు.మట్టిలో సజీవ వేర్లు ఉండటం, బయోమాస్ ఉత్పత్తి, మట్టి కి కార్బన్‌ను జోడించడం, మెరుగైన నీటి నిల్వ సామర్థ్యం, నేల సాంద్రత మరియు నేలలోని సూక్ష్మజీవుల సంఖ్య పెరుగుదల లాంటి కార్యకలాపాలను మెరుగుపరుస్తుంది.ఒకే భూమిలో వివిధ రకాల విత్తనాలను పండించడం ద్వారా, రైతులు వేసవి కాలంలో కొన్ని పంటల ద్వారా ఆదాయం పొందుతారు, కొన్ని పంటలను నేరుగా పశుగ్రాసంగా, మరియు కొన్ని పచ్చిరొట్ట ఎరువుగా మరియు మిగిలిన పంటలను ఆచ్ఛాదన పదార్థంగా ఉపయోగిస్తారు. పి ఎమ్ డి ఎస్ నేల కోతను ఆపివేస్తుంది అని ప్రకృతి వ్యవసాయ ప్రతినిధి పడాల రాజేష్ వివరించారు. గొల్లలగుంట క్లస్టర్ సిబ్బంది, రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కిర్లంపూడి-రాజుపాలెం రహదారిపై నేల కూలిన భారీ వృక్షం

జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి :గురువారం సాయంత్రం ఒక్కసారిగా వీచిన ఈదురు గాలులతో భారీ వృక్షం నేల కూలింది.. కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం లోని కిర్లంపూడి నుంచి రాజుపాలెం వెళ్లే మార్గం



మధ్యలో ఈ భారీ వృక్షం నేల కూలడంతో ట్రాఫిక్ ఆగిపోయింది . సమాచారం అందుకున్న కిర్లంపూడి ఎస్సై టి. రఘునాధరావు తమ సిబ్బందితో హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. జెసిబి సహాయంతో ఎస్సై రఘునాధరావు ఆధ్వర్యంలో కటింగ్ మిషన్ల ద్వారా ఆ భారీ వృక్షాన్ని ముక్కలుగా చేయించి పక్కకు తొలగించారు. ట్రాఫిక్ క్లియర్ అవ్వడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.

## అభివృద్ధి పనుల్లో అలసత్వం సహించే ప్రసక్తే లేదు

### చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి

చీరాల, మే 11, ప్రజాపాలన : అభివృద్ధి పనులలో అధికారులు, సిబ్బంది, ఏ మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించినా, అలసత్వం వహించినా, సహించే ప్రసక్తే లేదని, చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి



హెచ్చరించారు. చీరాల మున్సిపల్ పరిధిలోని, 7వ వార్డులో ఎలక్ట్రికల్ లైన్స్, సిమెంట్ రోడ్లు అభివృద్ధి పనులను, శాసనసభ్యులు కరణం.బలరామ్ పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ, త్వరిత గతిన పనులను పూర్తి చేయాలని, అధికారులకు, సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.కార్యక్రమంలో వైసిపి యువ నేతలు యాతం మేరీబాబు, పేర్లి నాని, ఎలక్ట్రికల్ ఏ.ఇ.శ్యామ్, లైన్ మ్యాన్లు, కాంట్రాక్టర్ జోషి, స్థానిక ప్రజలు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీ మహా యజ్ఞం ఫలప్రదం కావాలి

### రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు



విజయవాడ ప్రజా పాలన ప్రతినిధి : ఆధ్యాత్మిక నగరంగా వెలుగొందుతున్న విజయవాడ నగరంలో లోక కళ్యాణార్థం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన చండీ, రుద్ర, రాజశ్యామల, సుదర్శన సహిత శ్రీ లక్ష్మీ మహా యాగం ఫలప్రదం కావాలని ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు ఆకాంక్షించారు. ఈ మేరకు గురువారం ఆయన కార్యాలయం ఓ ప్రకటనను విడుదల చేసింది. పీఠాధిపతులు, 450 మంది రుత్వికులు పాల్గొనే ఈ యాగం రాష్ట్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని మల్లాది విష్ణు అన్నారు. అన్ని వర్గాల ప్రజల క్షేమాన్ని కాంక్షిస్తూ 6 కోట్ల ప్రజల సుఖ:సంతోషాలకై ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర దేవాదాయ ధర్మదాయ శాఖ ఈ మహా యజ్ఞాన్ని తలపెట్టడం శుభపరిణామమన్నారు. కరువు కాటకాలు దరిచేరకుండా వర్షాలు సమృద్ధిగా పండాలని యాగ ఫలితాలు ప్రతిఒక్కరికీ దక్కాలని ఈ సందర్భంగా ప్రార్థించారు. పాడి పంటలతో రైతులు, సకల వృత్తులూ పరిఢవిల్లాలని నిరుపేదలు, సామాన్యులు సమాజంలోని ప్రతి ఒక్కరూ సుఖశాంతులతో విరాజిల్లాలని కోరుకున్నారు. ఆరు రోజుల పాటు జరిగే ఈ క్రతువు నిర్విఘ్నంగా పూర్తవ్వాలని.. ముఖ్యమంత్రి సంకల్ప బలానికి దైవబలం కూడా తోడవ్వాలని ఆకాంక్షించారు. కానీ సమాజ హితం కోసం, ప్రజల శ్రేయస్సుకై చేస్తున్న ఈ మహాయజ్ఞంపై కొందరు పీఠాధిపతులు, సాధువులు పనిగట్టుకుని విష ప్రచారం చేయడం ఎంతవరకు సమంజసమని మల్లాది విష్ణు ప్రశ్నించారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని చేస్తున్న శ్రీ లక్ష్మీ మహా యజ్ఞానికి తెలుగుదేశం నాయకులు రాజకీయ రంగు పులమడం తీవ్ర అభ్యంతరకరమని మల్లాది విష్ణు అన్నారు. హిందూ ధర్మం అన్నా, ధర్మశాస్త్రాలు అన్నా సీఎం జగన్మోహన్ రెడ్డి కి అపారమైన విశ్వాసమని మల్లాది విష్ణు చెప్పుకొచ్చారు. రాష్ట్ర చరిత్రలో నభూతో నభవిష్యత్ అన్నవిధంగా నిర్వహిస్తోన్న ఈ మహా యాగానికి అన్ని దేవుళ్ల ఆశీస్సులు మెండుగా లభించాలని మల్లాది విష్ణు ప్రార్థించారు. యజ్ఞం దిగ్విజయంగా పూర్తై రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాల్లో మరిన్ని విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. మఠాధిపతులు సైతం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంకల్పానికి తమ దీవెనలను అందించాలని కోరారు. అలాగే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని.. కనుక నగర ప్రజలు ఈ మహాయజ్ఞంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# ఉత్సాహంగా వేసవి శిక్షణ శిబిరం



నరసాపురం, మే 11 (ప్రజాపాలన ప్రతినిధి) : వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా స్థానిక ప్రధమశ్రేణి శాఖ గ్రంధాలయంలో గురువారం నిర్వహించిన శిక్షణ తరగతులలో బాల బాలికలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ శిక్షణ శిబిరంలో విద్యార్థులచే పుస్తకపఠనం చేయించడం, విజ్ఞాన సర్వస్వాలు, నిఘంటువులు, నీతి కథలు తెనాలి రామకృష్ణ కథలు, పేదరాశి పెద్దమ్మ కథలు, తాతయ్య చెప్పిన కథలు మొదలైన పుస్తకాలను బాల బాలికలు ఆసక్తిగా చదివారు. అనంతరం బాల బాలికలను నాలుగు సెక్షన్లుగా విభజించి క్లాసులు నిర్వహించారు. స్కూల్ అసిస్టెంట్ శ్రీనివాస్ తెలుగు పద్యాలను ఇంగ్లీషులోకి అనువదించడంపై విద్యార్థిని విద్యార్థులకు చక్కగా వివరించారు. మోటివేషనల్ స్పీకర్ సూర్యంబాబు పిల్లలకు నీతికథలు, కాకి కథ, దురాశ దుఃఖానికి చేటు, కుందేలు సింహం కథలతో పాటు పద్యాలు, పొడుపు కథలు నేర్పించడం అభ్యాసం చేయించడం, మంచి అలవాట్లు, వ్యక్తిత్వ వికాసం గురించి వివరించారు. వై ఎన్ కళాశాల లెక్చరర్ ఎం సారంగపాణి ఇంగ్లీషు మాట్లాడటంలో శిక్షణ, హెచ్ఎం కెవి రావు గణితము, ట్రిగ్నోమెట్స్ గురించి వివరించారు. రిటైర్డ్ టీచర్ భట్టిప్రోలు సత్యనారాయణ పిల్లలకు హిందీ క్లాసులు, వర్ణమాల, హిందీ భాషను గూర్చి వివరించారు. తామర కృష్ణ మెడిటేషన్ క్లాసు, శ్వాసమీద ధ్యాస, వివిధ ఆసనాలు గురించి శిక్షణ ఇవ్వడం జరిగింది. విద్యార్థిని విద్యార్థులలో సృజనాత్మకతను పెంచడానికి వ్యక్తిత్వ వికాసానికి ఈ శిక్షణ తరగతులు ఎంతగానో దోహదం చేస్తాయని గ్రేడ్ వన్ లైబ్రేరియన్ కే.జే.ఎస్ఎ.ల్ కుమారి తెలిపారు. గ్రంథాలయ అభివృద్ధి కమిటీ, రీడర్స్ ఫారం సభ్యులు ఎం సుదీర్ మోహన్, ధవేజీ, బాబుశ్రీ, నాగశ్రీ, జీవన్ కుమార్, సూర్యనారాయణ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఖరీఫ్ సాగుకు సమాయత్తంపై రైతులకు శిక్షణ కార్యక్రమం



బాపట్ల జిల్లా ప్రజా పాలన.11: పిట్టలవానిపాలెం మండలంలోని మంతెనవారిపాలెం ఆర్.బి.కే నందు జిల్లా వనరుల కేంద్రం ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్. ఎం.సీ. ఓబయ్య కోఆర్డినేటర్ ,ఏరువాక కేంద్రం, బాపట్ల వారు మాట్లాడుతూ వేసవిలో లోతు దుక్కులు, మట్టి నమూనా పరీక్షలు రైతులు చేసుకునే విధంగా మరియు ఖరీఫ్ లో వాడవలసిన విత్తనాల రకములు వాటి ఆవశ్యకత మరియు విత్తన శుద్ధి గురించి రైతులకు వివరించారు. జిల్లా వనరుల కేంద్రం డి.డి.ఏ ఎం. విజయనిర్మల మాట్లాడుతూ పచ్చిరొట్ట ఎరువులు , వాటి ఆవశ్యకత, పి.ఎం. కిసాన్ ఈ కేవైసీ, సమస్యాత్మక భూములు వాటి యాజమాన్య పద్ధతులు మరియు వ్యవసాయంలో యాంత్రీకరణ ప్రాముఖ్యత గురించి వివరించారు. జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ఈ క్రాప్ బుకింగ్ ప్రాధాన్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి, సి. హెచ్. సుదర్శన్ రావు, గ్రామ వ్యవసాయ సహాయకులు, ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## చంద్రబాబు పాదయాత్రను విజయవంతం చేయాలి



నరసాపురం, మే 11 (ప్రజాపాలన ప్రతినిధి) :అందరికీ అన్నం పెట్టే రైతు బాగుంటేనే దేశాభివృద్ధి జరుగుతుందని అలాంటి రైతులకు ప్రభుత్వం అండగా ఉండాలని నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు అన్నారు. స్థానిక నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో పొత్తూరి రామరాజు మాట్లాడుతూ తెదేపా అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు శుక్రవారం తణుకు నియోజకవర్గంలోని ఇరగవరం నుండి తణుకు వై జంక్షన్ వరకు సుమారు 15 కిలోమీటర్లు పాదయాత్ర నిర్వహించనున్నారని ఈ పాదయాత్రకు నరసాపురం నియోజకవర్గం నుండి పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరవుతున్నారని తెలిపారు. ఇటీవల కురిసిన అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతులను ఆదుకోవాలని, నీట మునిగిన పంటకు ప్రభుత్వం తక్షణమే నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈ పాదయాత్ర చేపట్టడం జరిగిందని ఆయన తెలిపారు. దేశానికి అన్నం పెట్టే రైతు బాగుంటేనే దేశాభివృద్ధి జరుగుతుందని అలాంటి రైతులు పండించే పంటకు నష్టపరిహారం చెల్లించకపోవడం దారుణమని అన్నారు. రైతులకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని రామరాజు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు జక్కం శ్రీమన్నారాయణ, కౌన్సిలర్ పాలూరి బాబ్జి, పార్టీ సీనియర్ నాయకులు కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, కొల్లు పెద్దిరాజు, పొన్నాల నాగబాబు, షేక్ హుస్సేన్, తిరుమాని శశిదేవి, తుమ్మలపల్లి లక్ష్మీనారాయణ, సంకు భాస్కర నాయుడు, తిరుమాని హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల అభివృద్ధికి వేసవి శిక్షణ శిబిరాలు



కర్నూలు ప్రజాపాలన ప్రతినిధి :విద్యార్థుల శారీరక అభివృద్ధికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని అడ్వకేట్ శ్రీధర్ రెడ్డి అన్నారు. గురువారం నగరంలోని అవుట్డోర్ స్టేడియం నందు అథ్లెటిక్స్, ఫుట్ బాల్ వేసవి శిక్షణ శిబిరాలను ప్రారంభించి క్రీడాకారులకు పౌష్టిక ఆహారాన్ని అందజేశారు.ఈ సందర్భంగా న్యాయవాది శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ నేటి కాలంలో విద్యార్థులు సెల్ ఫోన్ విడి ఆటల సాధన వైపు మొగ్గు చూపడం శుభపరిణామం అన్నారు. వేసవి శిక్షణ శిబిరాలు విద్యార్థులకు చక్కగా దోహదపడతాయి అన్నారు. జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ప్రధాన శిక్షకులు నటరాజరావు మాట్లాడుతూ ప్రతిభగల యువ క్రీడాకారుల రాణింపే లక్ష్యంగా రాష్ట్ర క్రీడాశాఖ ఆదేశాల మేరకు ప్రతి సంవత్సరం జిల్లా వ్యాప్తంగా వేసవి శిక్షణ శిబిరాలను కొనసాగిస్తున్నామన్నారు. కార్యక్రమంలో జిల్లా ఒలంపిక్ సంఘం సంయుక్త కార్యదర్శి అవినాష్ శెట్టి, బి.క్యాంప్ ఫుట్బాల్ సంఘం కార్యదర్శి పాల్ విజయ్ కుమార్, శిక్షకులు బ్రహ్మ, హారిక, కాశీరావు, ఇస్మాయిల్, జగదీశ్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణాభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నాం: ఎమ్మెల్యే గ్రంధి



భీమవరం, మే 11 (ప్రజాపాలన ప్రతినిధి) :భీమవరం పట్టణ అభివృద్ధికి చిత్తశుద్ధితో పని చేస్తున్నామని శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ అన్నారు. గురువారం పట్టణంలోని ఏడవవార్డులో పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ముందుగా రూ.25 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించనున్న రజకుల పేటలోని రజకుల కమ్యూనిటీ హాలుకు శంకుస్థాపన చేశారు. అనంతరం రూ. 38 లక్షల రూపాయలతో కముజువారిపాలెంలో నిర్మించే ఇంటర్నల్ సిసి రోడ్లు, సిసి డ్రైన్ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని ప్రతి వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు ఈ వార్డు ప్రజల ఆకాంక్షను నెరవేర్చడం జరిగిందని పేర్కొన్నారు. వార్డులలో ఇంకా ఎక్కడైనా అభివృద్ధి పనులు జరగాల్సి ఉందని ప్రజలు కోరుకుంటే ఆ వివరాలను తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నామని పట్టణ అభివృద్ధి నాడు నేడు కూడా తన హయాంలోనే జరిగిందని వివరించారు. ప్రజల కోరిక మేరకు భీమవరంలో జిల్లా కేంద్రాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సహకారంతో ఏర్పాటు చేసుకున్నామని ఉన్నత అధికారులు అందుబాటులో ఉండడం, మున్సిపల్ ప్రత్యేక అధికారిగా కలెక్టర్ పి ప్రశాంతి కూడా పనిచేస్తుండడంతో భీమవరం పట్టణాన్ని రాష్ట్రస్థాయిలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దడానికి రేయింబవళ్లు కృషి చేస్తున్నానని ఆయన వివరించారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించిన ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి



కర్నూలు ప్రజాపాలన ప్రతినిధి : ఆదోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సిబ్బందితో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ఆసుపత్రి సూపరిండెంట్ లింగన్న అధ్యక్షతన వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కొందరి వైద్యుల నిర్వాహకం వల్ల చెడ్డ పేరు వస్తుందని పద్ధతి మార్చుకోకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. చికిత్స కోసం వచ్చిన రోగులు ఇబ్బందులు పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలనానరు. రోగులకు బెడ్ల కొరత రాకుండా, ప్రత్యామ్నాయంగా మంచాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్ సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్ బీమా అందజేత



రాజుపాలెం ప్రజాపాలన : రాజుపాలెం మండలం అంచుల వారి పాలెం గ్రామంలో అంచుల సాయి గత కొన్ని రోజుల క్రితం మరణించడం జరిగినది. అందుకు సంబంధించి ప్రభుత్వం తరపునుంచి లిరాష్ట్ర జలవనరుల శాఖా మాత్యులు శ్రీ అంబటి రాంబాబులి గారి సహాయ సహకారాలతో వైయస్సార్ బీమా లక్ష రూపాయలను మంజూరు చేయడం జరిగినది. ఈ లక్ష రూపాయలను సాయి భార్యకి సర్పంచ్ అంచుల రామాంజనేయులు గారి చేతుల మీదుగా అందించడం జరిగినది. ఇంకా ఈ కార్యక్రమంలో మండల మండల వైస్ ఎంపీపీ హరి సూరమ్మ నాగేశ్వరరావు గారు, గ్రామ సచివాలయ కన్వీనర్ వేపూరి సోమశంకర్ రావు గారు, అంచుల పుల్లయ్య గారు,సెక్రటరీ ముక్తార్, వెల్ఫేర్ అసిస్టెంట్ నవ్య ,ఇంజనీరింగ్ అసిస్టెంట్ రాంబాబు, వాలంటీర్ నాగరాజు మరియు తదితరులు పాల్గొన్నారు.

## పొన్నపాటి ఈశ్వర్ రెడ్డి 75వ జన్మదిన వేడుకల మహోత్సవం

**నరసరావుపేట శాసనసభ్యులు డా. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి**



పల్నాడు జిల్లా. నర్సరావుపేట. మే 11 (ప్రజా పాలన ప్రతినిధి.): నరసరావుపేట మండలం లింగంగుంట్ల గ్రామ మాజీ సర్పంచ్ పొన్నపాటి ఈశ్వర్ రెడ్డి గారి 75వ జన్మదిన వేడుకలు స్థానిక లింగంగుంట్ల లోనే జడ్పీ హైస్కూల్ హై స్కూల్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి , మాజీ మంత్రివర్యులు కాసు వెంకట కృష్ణారెడ్డి , పలువురు రిటైర్ ఉన్నతి అధికారులు, సీనియర్ సిటిజన్లో పాల్గొని, ఈశ్వర్ రెడ్డి చేసిన పలు సేవ కార్యక్రమాలని ఫోటో ఎగ్జిబిషన్ ని ప్రారంభించి పాత జ్ఞాపకాలను మరియు ఈశ్వర్ రెడ్డి గారి సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ మరియు మండల నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ మహా యజ్ఞానికి ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డిని ఆహ్వానించిన దేవదైసే అసిస్టెంట్ కమిషన్



పల్నాడు జిల్లా . నరసరావుపేట. మే 11 ( ప్రజా పాలన ప్రతినిధి. )నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ని కలిసి విజయవాడలో జరగనున్న శ్రీ లక్ష్మీ మహా యజ్ఞానికి ఆహ్వానించిన దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సత్యనారాయణ , కోటప్పకొండ ఈవో గోపి .విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఈ నెల 12 నుంచి 17 వరకు లిశ్రీ లక్ష్మీ మహా యజ్ఞంలి. ఏపీ ప్రభుత్వం–దేవదాయ ధర్మదాయ శాఖ నిర్వహణలో అష్టోత్తర శతకుండాత్మక (108) చండీ, రుద్ర, రాజశ్యామల, సుదర్శన సహిత శ్రీ లక్ష్మీ మహా యజ్ఞం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి గౌరవనీయులు మాన్యమహోదయుల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి సమక్షంలో శ్రీ లక్ష్మీ మహా యజ్ఞం ప్రారంభోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. కావున భక్తులందరూ శ్రీ లక్ష్మీ మహా యజ్ఞం కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నాము.

## సిఐటియు ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులు నిరసన




నందిగామ మే 11 ప్రజా పాలన ప్రతినిధి పట్టణంలో భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వం సంక్షేమ పథకా లను నిలిపివేసిందని నిరసన కార్య క్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తక్షణమే ప్రభు త్వం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డులు పని చేయించి పెండింగ్లో ఉన్న క్లైయిమ్స్ పరి ష్కరించా ల నిపథకాలు నిలిపిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన సర్క్యుర్ 12 14న ఉపసంహరించుకోవాలనిప్రభుత్వం వా డుకున్న సంక్షేమ బోర్డు నిధులు తిరిగి చెల్లించాలనిపెన్షన్ స్కాలర్షిప్ గృహ నిర్మాణ లోన్లు వంటి పథకా లు అమలు చేయాలనిఇసుక సిమెంట్ స్టీల్ తదితర నిర్మాణం మెటీరియల్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో పట్టణ పౌర సంక్షేమసంఘం కన్వీనర్ సయ్యద్ ఖాసిం ఉప్పు హనుమంతరావు త న ఉప్ప శీను పేర్న గంగాధరరావు చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారామ లక్ష్మణ సమేత భక్తాంజనేయ స్వామి ఆ లయ పున ప్రతిష్ట మహోత్సవంలో సామినేని ఉదయ భాను



వత్సవాయి ప్రజా పాలన ప్రతినిధి మే 11మండలం లోని పోలంపల్లి గ్రామం నందు శ్రీ సీతారామ లక్ష్మణ సమేత భక్తాంజనేయ స్వామి ఆలయ పున ప్రతిష్ట మ హోత్సవ కార్య క్రమంలో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వవిప్, సా మినేని ఉదయభాను పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్ర మాలు నిర్వహించారుఈ సంధ్భంగా ఆలయ అర్చ కులు ఆలయ సాంప్రదాయం ప్రకారం ఉదయభానుకి స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వ చనాలు అందించారు.

# స్పందన కార్యక్రమానికి అడ్వాన్స్ వెర్షన్‌గా ప్రభుత్వ పథకాలు: జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా



అమలాపురం మే11 ప్రజాపాలన ప్రతినిధి :స్పందన కార్యక్రమానికి అడ్వాన్స్ వెర్షన్ గా, ప్రభుత్వ పథకాలు సేవలకు సంబంధించిన సమస్యలకు మెరు గైన పరిష్కారం అందించాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ హి మాన్ను శుక్లా తెలిపారు. గురువారం స్థానిక కలెక్టరేట్ నుండి డివిజన్ మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జగనన్నకు చెబుదాం! కార్యక్రమ విధి విధానాలపై జిల్లా ఎస్పీ ఎస్ శ్రీధర్ తో కలసి శిక్షణ కల్పించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మెరుగైన పాలన అందించే దిశగా పలు సంక్షే మ కార్యక్రమాలను ప్రవేశపెట్టిందని ప్రస్తుతం మరింత సులభంగా ప్రజలకు పారదర్శకమైన, జవాబుదారితనం తో కూడిన పాలన అందించాలనే సంకల్పంతో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ఈ నెల 9వ తేదీన ప్రారంభించినట్లు తెలిపారు. . ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించి ప్రజలకు మరింతగా పాలనను చేరువ చేసి ముందుకు తీసుకెళ్లడం, చాలా సులభంగా సేవలు అందేలా చూడటం, పాలనలో ప్రజలను భాగస్వాము లను చేయడం, పారదర్శకతతో పథకాలు, ప్రభుత్వ సేవల ప్రయో జనాలను దీని ద్వారా ప్రజలందరూ సమానంగా పొందవచ్చునన్నారు. మారుమూల ప్రజల నుంచి గ్రీవెన్సులను స్వీకరించి. గడువు లోగా అర్జీదారుల సమస్యల ను సంతృప్తికర స్థాయిలో నాణ్యత తో పరిష్కరించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమం ద్వారా ఫిర్యా దుదారుడు వ్యక్తిగతంగా హాజరు కానవసరం లేకుండా ఇంటి దగ్గరి నుంచే ఏ సమయంలోనైనా1902 టోల్ ఫ్రీ కు ఫోన్ చేసి సమస్యను చెప్పగానే ఫిర్యాదును నమోదు చేసుకొని యువర్ సర్వీస్ రిక్వెస్ట్ ఐడీని కేటాయిస్తార న్నారు. ఎప్పటికప్పుడు ఎస్.ఎం. ఎస్ ద్వారా అర్జీ పరిష్కార స్థితిగ తులు పరిష్కార సరళి గురించి సమాచారం అందుతుందన్నారు. జగనన్నకు చెబుదాం ద్వారా అందిన అర్జీల పరిష్కారాన్ని స్వయంగా ముఖ్యమంత్రి కార్యా లయం పర్యవేక్షిస్తుందని ఆయన స్పష్టం చేశారు. కావున పూర్తిస్థాయి విచారణతో అత్యంత నాణ్యతతో సమస్యకు పరిష్కారం లభిస్తుంద న్నారు. జగనన్నకు చెబుదాం అర్జీల పరిష్కార ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుంద న్నారు సమస్య పరిష్కారం పూర్త యిన తర్వాత ప్రభుత్వ సేవలపై ప్రజలు తమ అభిప్రాయాన్ని తెలియజేసేందుకు వీలుంటుందని. ప్రజలకు ఎదురయ్యే సమస్యల పరిష్కారానికి ఉపయోగపడే జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ప్రజలను కోరారు. 24 గంటలు హెల్ప్ లైన్ పనిచేస్తుందని, జగన న్నకు చెబు దాం (జెకెసి) కార్యక్రమం నాన్ ఫైనాన్షియల్ కార్యక్రమమని దీనిపై ప్రత్యేక ఫోకస్ పెట్టాలన్నారు ప్రాజెక్ట్ మానిటరింగ్ యూనిట్ల తో పాటుగా జిల్లా స్థాయిలో జిల్లా ఆడిటింగ్ బృందం కూడా అర్జీల పరిష్కార సరళిని, నాణ్యత ను పర్యవేక్షిస్తుందన్నారు. మండల స్థాయి ప్రాజెక్ట్ మానిటరింగ్ యూనిట్ అత్యంత కీలకమైన భూమిక పోషించాల్సి ఉంటుంద న్నారు మండల స్థాయి పీఎంయు యూనిట్లో తాసిల్దారు ఎంపీడీవో సబ్ ఇన్స్పెక్టర్, మండల అగ్రికల్చర్ ఇతర మల్టీ లెవెల్ శాఖలకు చెందిన అధికారులు సభ్యులుగా ఉండాల న్నారు. డివిజన్ స్థాయి పీఎంయు లో ఆర్డీవో డిఎస్పి ఇతర డివిజన్ అధికారులు ఉంటారన్నారు. అదేవిధంగా జిల్లా స్థాయిలో పీఎంయు యూనిట్ మల్టీ లెవల్ శాఖల అధికారులతో ఉంటుం దన్నారు. అర్జీలపై పీఎంయూలు ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేయడం జరుగుతుందన్నారు. అందిన సమస్యలపై క్షుణ్ణంగా విచారించి పిటిషన్ ఎండార్స్మెంటు, ఫిర్యాదు విచారణ సందర్భంలో ఫిర్యాదు దారుడు ఎంక్వయిరీ అధికారితో దిగిన ఫోటో, విచారణ నివేదికలను ఆన్లైన్లో ప్రాపర్ గా అప్లోడ్ చేస్తూ నాణ్యమైన పరిష్కార మార్గాలు చూపాలన్నారు. రిమార్క్స్ కాలంలో రిమార్కులను స్పష్టతతో నమోదు చేయాలని సూచించారు. అధికారులు తమకు ఆన్లైన్లో అందిన ఫిర్యాదులపై 24 గంటల్లో విచారణ అధికారులను నియమించాలని సూచించారు. అధికారులు ఫిర్యాదులు అందిన సందర్భంలో తమ శాఖ పరిధిలోనిది కాదని భావించిన సందర్భంలో క్లోజ్ చేయకుండా ఫిర్యాదును రివర్స్ చేయాలని సూచించారు. ప్రతిరోజు అధికారులు మొదటి గంటలో అర్జీల పరిష్కారంపై దృష్టి సారించాలన్నా రు. వారంలో సోమవారం ఉదయం మరియు అదే వారంలో శుక్రవారం సాయంత్రం అర్జీల పరిష్కారంపై ఫోకస్ పెట్టాలన్నారు.

ప్రతి సమస్యను క్షుణ్ణంగా విశ్లేషించి పరిష్కార మార్గాలు అన్వేషిస్తూ నిబంధనల మేరకు ఫిర్యాదు దారుడు సంతృప్తి చెందే స్థాయిలో పరిష్కార మార్గాలు చూపాలన్నారు జిల్లా ఎస్పీ ఎస్ శ్రీధర్ జెకెసి అమలు విధివిధానాలను పోలీస్ సిబ్బందికి వివరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ సిహెచ్ సత్తిబాబు వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు

## ఇంటింటికి జనసేన కార్యక్రమం



సత్తెనపల్లి ప్రజాపాలన ప్రతినిధి: మొక్కపాడు గ్రామంలో జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ యొక్క ఆశయాలను ఆలోచనవిధానాలను పార్టీ యొక్క సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లటం లో భాగంగా నిర్వహిస్తున్న సత్తెనపల్లిలి లినియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు శ్రీ బొర్రా వెంకట అప్పారావు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇంటింటికి జనసేన అనే కార్యక్రమంలో భాగంగా మొక్కపాడు గ్రామంలో ఎంతో అట్టహాసంగాలి లినిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ నాయకులు బొర్రా వెంకట అప్పారావు కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికి జనసేన యొక్క సిద్ధాంతాలనులి లితెలియజేస్తూ రాబోయే రోజుల్లో పవన్ కళ్యాణ్ గారి సీఎంగా చేసే విధంగా మనందరంలి లికష్టపడాలని అదేవిధంగా ప్రజా సమస్యలను తెలుసుకుంటూ ఈ ప్రభుత్వంలో ప్రజలు ఎన్నోలి లిరకాల ఇబ్బందులు పడుతున్న విధానాన్ని అలాగే అకాల వర్షాల కారణంగా మిర్చి అలాగే మొక్కజొన్న రైతులను కలిసి పంట నష్ట యొక్క వివరణ తెలుసుకుంటూ ఎంతోమందిలి లిరైతులు పంట నష్టపోయి వాళ్ళ కన్నీటి బాధలు చూసి చెల్లించి పోయిన బొర్రా వెంకట అప్పారావు పంటలి నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అండగా ఉండాలని వారికి పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని ప్రజల సమస్యలులి లిలితెలుసుకుని వాళ్ళ సమస్యలు వాళ్ళ బాధలు తీర్చాల్సిన ప్రభుత్వం రైతులను యొక్క బాధలను గాలికి వదిలేసారని బొర్రా వెంకట అప్పారావు మండిపడ్డారు.ప్రభుత్వ తీరుపై ప్రజలకు వివరణ ఇస్తూ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమంలో రాజుపాలెం మండల అధ్యక్షుడు తోట నరసయ్య , గ్రామ అధ్యక్షుడు పోకల శ్రీనివాసరావు, మండల కమిటీ సభ్యుడు దుగ్గి విజయ్, ముప్పాళ్ళ మండల అధ్యక్షుడు సిరిగిరి పవన్ కుమార్, రూరల్ మండల అధ్యక్షుడు నాదెండ్ల నాగేశ్వరరావు, నగరికల్ మండల అధ్యక్షురాలు తాడువై లక్ష్మి శ్రీనివాస్, ఏడో వార్డు కౌన్సిలర్ రంగిశెట్టి సుమన్, చిలకా సత్యం, వైస్ ప్రెసిడెంట్ రఫీ, రుద్రజడ బుల్లబ్బాయి, గ్రామ జనసైనికులు పులిబండ్ల గోపి, దుగ్గి రాంబాబు, పశావుల సీతయ్య , పశావుల సత్యనారాయణ, దుగ్గి అశోక్ , వెంకట అయ్యప్ప, నాన్న బాల శేఖర్, నిమ్మల సురేష్, బిట్రగుంట సుబ్బారావు, నారపుశెట్టి కోటేశ్వరరావు, పెమ్మ రమేష్, పగడాల నరసింహారావు, ఆశుల గోపి, పెద్ద ఎత్తున గ్రామ జన సైనికులు, వీర మహిళలు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## అన్ని రంగాల అభివృద్ధి సంక్షేమమే జగన్ మోహన్ రెడ్డి లక్ష్యం: ఎమ్మెల్యే మొండితోక జగన్మోహనరావు



వీరులపాడు 11 ప్రజా పాలన ప్రతినిధి మండలంలోని పెద్దాపురం గ్రామంలో గడపగడపకు –మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గురువారం శాననసభ్యులు మొండితోక జగన్ మోహన్ రావుప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను వివరి స్తూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి నాలుగేళ్ల ప్రభుత్వ పాల నలో అవినీతికి తావులేని పారదర్శక పాలన సాగిస్తు న్నారని, ఎస్సీ– ఎస్టీ–బీసీ –మైనారిటీలతో పాటు అగ్రవ ర్ణ మహిళలకు సైతం సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి స మర్థవంతంగా అమలు చేస్తున్నారని తెలిపారు రా ష్ట్రంలోని అన్ని రంగాల అభివృద్ధి– అన్ని వర్గాల ప్ర జల సంక్షేమమే ధ్యేయంగా వైయస్ జగన్ మోహన్ రెడ్డి పరిపాలన చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వంలో చంద్రబాబు అగ్రవర్ణ పేదలను పూర్తిగా విస్మరించారని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుపేదలనునయవంచనకు గురి చేస్తూ చంద్రబాబు నాయుడు వారిని పూర్తిగా మోసం చేశారని.అందుకే ప్రజలు గత ఎన్నికల్లో 23 సీట్లతో బుద్ధి చెప్పారని తెలిపారు. నేడు రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధికి సైతం వైయస్ జగన్ అహర్ని శలు కృషి చేస్తున్నారని చెప్పారు. ఇటీవల విశాఖ ప ట్నంలో జరిగిన గ్లోబల్ సమ్మిట్ లో పెద్ద పెద్ద పారిశ్రా మికవేత్తలు పాల్గొని లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టేం దుకు ముందుకు వచ్చారని గుర్తు చేశారు ఈ కార్య క్రమంలో గ్రామ సర్పంచ్ నిప్పులపల్లి శాంతమ్మ, ఎంపీ పీ కోటేరు లక్ష్మీ ముత్తారెడ్డి, జడ్పిటిసి అమర్లపూడి కీ ర్తి సౌజన్య, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షహనాజ్ బేగం, మండల కన్వీనర్ ఆవుల రమేష్ బాబు, సొసైటీ చైర్మ న్ ఆవుల ప్రసాద్, ఉపసర్పంచ్ భవిరిశెట్టి లక్ష్మి, దేవ స్థానం కమిటీ చైర్మన్ బొజ్జ అనురాధ, వాలంటీర్లు, స చివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## అక్రమ ఇసుక రవాణాపై ఉక్కుపాదం మోపిన ఎస్సై అభిమన్యు



వత్సవాయి మే 11 ప్రజాపాలన ప్రతినిధిఅక్రమంగా ఆంధ్రా నుండి తెలంగాణ ఖమ్మం కు తరలిస్తున్న ఇ సుక ట్రాక్టర్లనువత్సవాయి ఎస్సై బి అభిమన్యు చాక చక్యంగా పట్టుకొని స్టేషన్ కు తరలించి దర్యాప్తు చేప ట్టారుస్థానికుల సమాచారాన్ని తక్షణం స్పందించి చ ర్యలు చేపట్టిన ఆయనకు పలువురు ప్రశంసించారు

## కలెక్టరేట్ వద్ద జిల్లా తెదేపా నేతల ధర్నా



భీమవరం, మే 11 (ప్రజాపాలన ప్రతినిధి) :ఇటీవల కురిసిన అకాల వర్షాల కారణంగా పంట నష్టం వాటిల్లిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ పశ్చిమగోదావరి జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మీ ఆధ్వర్యంలో జిల్లా తెదేపా నాయకులు భీమవరంలోని కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేస్తూ గురువారం ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా రెవెన్యూ అధికారికి వినతిపత్రం అందజేశారు. నిరసనలో పాల్గొన్న తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి పితాని సత్యనారాయణ మాట్లాడుతూ ఇటీవల భారీ వర్షాలకు పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి, పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ అకాల వర్షాల కారణంగా రైతులు తీవ్రనష్టం చవిచూశారని రైతు కన్నీరు తుడిచేందుకు చంద్రబాబు నడుంబిగించి రేపు రైతు పోరుబాట పాదయాత్ర తణుకు నియోజకవర్గంలో నిర్వహిస్తున్నారని తెలిపారు. ఉండి ఎమ్మెల్యే మంతెన రామరాజు మాట్లాడుతూ ధాన్యంతో పాటు మిర్చి, మామిడి, మొక్కజొన్న, వేరుశనగ, ఉద్యాన పంటలతో నష్టపోయిన రైతాంగాన్ని ఓదార్చాల్సింది పోయి మంత్రి కారుమూరి వెర్రిపప్ప అని వ్యాఖ్యానించటం సరికాదని తక్షణం రైతులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మాజీ మంత్రి పీతల సుజాత మాట్లాడుతూ రైతులకు సంచులు సరఫరా చేయలేక జగన్ ప్రభుత్వం విఫలం అయిందని విమర్శించారు. జిల్లా పార్టీ అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మీ మాట్లాడుతూ 12 వ తేది తణుకులో నిర్వహించనున్న చంద్రబాబు రైతుపోరుబాట పాదయాత్రను జయప్రదం చేయాలని పార్టీ శ్రేణులను పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో నర్సాపురం పార్లమెంట్ టిడిపి అభ్యర్థి వేటుకూరి శివరామరాజు, తాడేపల్లిగూడెం ఇన్చార్జి వలవల బాబ్జి, నరసాపురం ఇన్చార్జ్ పొత్తూరి రామాంజనేయరాజు, జిల్లా తెలుగురైతు అధ్యక్ష, కార్యదర్శులు పాతూరి రామప్రసాద్ చౌదరి, తమ్మినీడి నాగేశ్వరరావు, రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారధి, డ్వాక్రా సంఘాల రాష్ట్ర ప్రధానకార్యదర్శి మెరగాని నారాయణమ్మ, రాష్ట్ర కార్యదర్శిలు కోళ్ల నాగేశ్వరరావు, పెచ్చేటి బాబు, నాయకులు మామిడిశెట్టి ప్రసాద్, గూడూరి రామకృష్ణ, ఇందుకూరి సుబ్రహ్మణ్య రాజు, గూడూరి సుబ్బారావు, రేవు వెంకన్న, పాల శ్రీరామదాసు, బొక్కా సూరిబాబు, మాదాసు కనకదుర్గ, నసిమా బేగం, ఎండి షబీనా, కన్నెగంటి రూత్ కళ, మైలబత్తుల ఐసాక్ బాబు, చల్లబోయిన గోవింద్, గంటా త్రిమూర్తులు, మద్దుల రాము తదితరులతో పాటు రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, పట్టణ, గ్రామ పార్టీ నాయకులు, అనుబంధ సంస్థల నాయకులు, రైతులు, రైతుకూలీలు, రైతు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## "హను మాన్" రిలీజ్ పై లేటెస్ట్ బజ్.!





యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో తేజ సజ్జ హీరోగా టాలీవుడ్ నుంచి కొత్త కొత్త సినిమాలు అందిస్తూ వస్తున్న యంగ్ దర్శకుడు ప్రశాంత్ వర్మ కాంబినేషన్ లో తెరకెక్కిస్తున్న ఫస్ట్ సూపర్ హీరో చిత్రం "హను మాన్" కోసం తెలిసిందే. టీజర్ తో పాన్ ఇండియా లెవెల్లో గట్టి హైప్ ని అందుకున్న ఈ చిత్రం కోసం చాలా ఆసక్తిగా అనేకమంది ఎదురు చూస్తున్నారు. మరి రీసెంట్ గానే ఈ సినిమాని వాయిదా వేస్తున్నట్టుగా మేకర్స్ అనౌన్స్ చేశారు.అయితే ఈ కొత్త రిలీజ్ ఎప్పుడు అనేది ఇప్పుడు లేటెస్ట్ బజ్ వినిపిస్తుంది. దీనితో అయితే ఈ చిత్రాన్ని మేకర్స్ ఈ ఆగస్ట్ రిలీజ్ కి లాక్ చేసినట్టుగా రూమర్స్ వినిపిస్తున్నాయి. దాదాపు ఆగష్టు మొదటి వారంలో అయితే రిలీజ్ ఉండొచ్చని తెలుస్తుంది. మరి దీనిపై అధికారిక క్లారిటీ అయితే ఇంకా రావాల్సి ఉంది. మరి ఈ చిత్రంలో అమృత అయ్యర్ హీరోయిన్ గా నటిస్తుండగా కె నిరంజన్ రెడ్డి నిర్మాణం వహిస్తున్నారు.

## జాన్వీ పాప చుట్టే పడతారేంటో..?




అతిలోక సుందరి కూతురుగాగా బాలీవుడ్ లోకి అడుగుపెట్టిన అందాల భామ జాన్వీ కపూర్. ఆమె కెరియర్ లో ఇప్పటి వరకు హిందీలో కమర్షియల్ హీరోయిన్ గా ఒక్క సినిమా కూడా చేయలేదు. మేగ్జిమమ్ ఫీమేల్ సెంట్రిక్ కథలతోనే మూవీస్ చేసింది. అవి కూడా పెద్దగా సక్సెస్ అయితే కాలేదు. కాని తెలుగులో జాన్వీ కపూర్ కి ఫుల్ డిమాండ్ ఉంది.ఎన్టీఆర్ 30 మూవీ కోసం జాన్వీ కపూర్ ని కొరటాల శివ హీరోయిన్ గా ఎంపిక చేశారు. స్టార్ హీరోయిన్ రేంజ్ రెమ్యునరేషన్ ఇచ్చి జాన్వీని ఈ మూవీ కోసం ఎంపిక చేసారంట. ఇదిలా ఉంటే తాజాగా యూవీ క్రియేషన్స్ లో అఖిల్ హీరోగా సోషియో ఫాంటసీ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమా కోసం జాన్వీ కపూర్ ని ఎంపిక చేసారనే ప్రచారం తెరపైకి వచ్చింది.అలాగే బుచ్చిబాబు రామ్ చరణ్ చిత్రం కోసం కూడా జాన్వీ కపూర్ ని హీరోయిన్ గా తీసుకున్నారంటూ రూమర్స్ నడిచాయి.ఇవి మాత్రమే కాకుండా ప్రయాణ ఖర్చులు ఖరీదైన హోటల్ ఆమె డిమాండ్ చేస్తోంది అంటూ రూమర్స్ స్ప్రెడ్ అవుతున్నాయి. నిజానికి అఖిల్ మూవీ కోసం కాని రామ్ చరణ్ కోసం జాన్వీని ఎవ్వరు సంప్రదించనే లేదంట.కేవలం సోషల్ మీడియాలో నడుస్తున్న రూమర్స్ అన్ని పై పై ప్రచారాలే అని తెలుస్తోంది. అయితే జాన్వీ కపూర్ చుట్టూనే టాలీవుడ్ లో ఎందుకు ఇన్ని రూమర్స్ స్ప్రెడ్ అవుతున్నాయి అనే విషయం ఆలోచిస్తే కేవలం శ్రీదేవి కూతురు అనే బ్రాండ్ తో ఆమె తెలుగులోకి ఎంట్రీ ఇవ్వడం ఒక కారణం అని తెలుస్తోంది. అలాగే కొంతమంది మైలేజ్ కోసం ఇలాంటి తప్పుడు ప్రచారాలు తెరపైకి తీసుకొస్తున్నారంట.ప్రస్తుతం టాలీవుడ్ లో జాన్వీ కపూర్ పట్ల ఎక్కువ క్రేజ్ ఉంది. ఈ నేపథ్యంలో ఈ రూమర్స్ అన్ని కూడా ప్రచారంలోకి వస్తున్నాయనే మాట వినిపిస్తోంది. అయితే జాన్వీ కపూర్ దృష్టి అంతా ఇప్పుడు ఎన్టీఆర్ 30 సినిమాపైన మాత్రమే ఉందనే మాట వినిపిస్తోంది. తారక్ తన ఫేవరేట్ హీరో కావడంతో అతనితో స్క్రీన్ షేర్ చేసుకోవడానికి ఆమె ఎక్కువ ఇష్టపడుతోంది అని సినీ వర్గాలలో నడుస్తోన్న టాక్.

## "ఎన్టీఆర్ 30" నుంచి కూడా ఆల్మోస్ట్ ట్రీట్.?




ప్రస్తుతం యంగ్ టైగర్ ఎన్టీఆర్ హీరోగా జాన్వీ కపూర్ హీరోయిన్ గా దర్శకుడు కొరటాల శివ తెరకెక్కిస్తున్న భారీ ఇండియన్ సినిమా కోసం అందరికీ తెలిసిందే. ఎన్టీఆర్ కెరీర్ లో 30వ సినిమాగా ఇది రాబోతుండగా సెన్సేషనల్ హైప్ నెలకొంది. మరి ఈ చిత్రం అయితే ఎన్టీఆర్ కొరటాల కాంబోలో కూడా రెండో సినిమా కావడంతో ఫ్యాన్స్ లో మరింత ఆసక్తి నెలకొంది. ఇక ఈ భారీ హాలీవుడ్ లెవెల్ యాక్షన్ హంగులతో తెరకెక్కిస్తుండగా ఎన్టీఆర్ బర్త్ డే కోసం అయితే అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.అయితే ఈ చిత్రం నుంచి ట్రీట్ ని ఎన్టీఆర్ బర్త్ డే కానుకగా రానుండగా ఇది వీడియో ట్రీట్ కూడా కావచ్చని తెలుస్తుంది. ఇది వరకు పోస్టర్ లాంటిదే రావచ్చని బజ్ ఉంది. కానీ వీడియో లాంటిది కూడా రావచ్చని ఇప్పుడు తెలుస్తుంది. మరి దీనిపై అయితే అధికారిక క్లారిటీ రావాల్సి ఉంది. ఇక ఈ చిత్రానికి అనిరుద్ సంగీతం అందిస్తుండగా ఎన్టీఆర్ ఆర్ట్స్ మరియు యువసుధ ఆర్ట్స్ వారు నిర్మాణం వహిస్తున్న సంగతి తెలిసిందే.

## వెంకట్ ప్రభు టాలీవుడ్ లో భారీ ప్రాజెక్ట్!



కోలీవుడ్ లో స్టార్ మేకర్ గా పేరొందిన వెంకట్ ప్రభు 'కస్టడీ'తో టాలీవుడ్ కి లాంచ్ అవుతోన్న సంగతి తెలిసిందే. నాగచైతన్య హీరోగా నటిస్తోన్న యాక్షన్ థ్రిల్ పై భారీ అంచనాలే ఉన్నాయి. ఇప్పటికే రిలీజ్ అయిన ప్రచార చిత్రాలు సినిమాకి మంచి హైఫ్ తీసుకొచ్చాయి. చైతన్య సైతం సినిమా పై చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నాడు. ప్రచార కార్యక్రమాల్లో భాగంగా వెంకట్ ప్రభు సినిమాపై చేసిన ఆసక్తికర వ్యాఖ్యలతో అంచనాలు రెట్టింపు అవుతున్నాయి.మరి అక్కినేని అభిమానుల అంచనాలు ఏ స్థాయిలో నిలబెడతారు అన్నది మరికొన్ని రోజుల్లో తేలిపోనుంది. అయితే ఈ సినిమా తర్వాత వెంకట్ ప్రభు ఓ భారీ పాన్ ఇండియా సినిమా చేస్తున్నట్లు రివీల్ చేసారు. ఓ స్టార్ హీరోతో భారీ బడ్జెట్ తోనే సినిమా ఉంటుందని తెలుస్తుంది. ఇన్నోవేటివ్ స్టోరీలకు ఇటీవల తెలుగు ప్రేక్షకులకు బ్రహ్మరధం పడుతున్నారు.హీరో ఇమేజ్ కన్నా కథకి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ నేపథ్యంలో వెంకట్ ప్రభు తదుపరి హీరో ఎవరై ఉంటారు? అన్న ఆసక్తి మొదలైంది. సౌత్ ఇండస్ట్రీ నుంచి తెలుగులోనే భారీ బడ్జెట్ సినిమాలు..పాన్ ఇండియా సినిమాలు ఎక్కువగా తెరకెక్కుతున్నాయి. దాదాపు స్టార్ హీరోలంతా పాన్ ఇండియా కంటెంట్ కే ప్రాధాన్యత ఇస్తున్నారు. దీనిలో భాగంగా కొత్త దర్శకుల్ని తెరపైకి తీసుకొస్తున్నారు. భాషతో సంబంధం లేకుండా సినిమాలు చేస్తున్నారు.కోలీవుడ్ దర్శకులు.. హీరోలు కూడా ఒకరి వెంట మరొకరు తెలుగు పరిశ్రమ వైపు అడుగులు వేస్తున్నారు. ఈ నేపథ్యంలో వెంకట్ ప్రభు లాంటి ట్యాలెంటెడ్ డైరెక్టర్ భారీ బడ్జెట్ సినిమా ప్రకటించడం సర్వత్రా ఆసక్తి నెలకొంది.అదీ 'కస్టడీ' రిలీజ్ కి ముందే ఇలాంటి ప్రకటన టాలీవుడ్ లో ప్రకంపనలు రేపుతుంది. ఓ వైపు రాజమౌళి...సుకుమార్ లాంటి స్టార్ మేకర్స్ పాన్ ఇండియాలో దూసుకుపోతున్న తరుణంలో పరభాష దర్శకుల ఎంట్రీ పోటీ తత్వాన్ని తెలియజేస్తుంది.

## రూ.25 కోట్ల క్లబ్ లో మాస్ మహారాజా?



మాస్ మహారాజా రవితేజ ధమాకా సినిమా తో వంద కోట్ల క్లబ్ లో జాయిన్ అయ్యాడు అంటూ చిత్ర యూనిట్ సభ్యులు అధికారికంగా ప్రకటించిన విషయం తెల్సిందే. ప్రస్తుతం ఆయన చేస్తున్న సినిమాలు బ్యాక్ టు బ్యాక్ ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీ అవుతున్నాయి. టైగర్ నాగేశ్వరరావు సినిమా తో రవితేజ ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. మరికొన్ని సినిమాలు కూడా రవితేజ కమిట్ అయ్యాడు.. అందులో కొన్ని షూటింగ్ దశలో ఉన్నాయి. ఇంకా కొన్ని సినిమాలు చర్చల దశలో ఉన్నాయి. మొత్తానికి రవితేజ ఫుల్ బిజీగా ఉన్నాడు.తాజాగా రవితేజ 'కలర్ ఫోటో' దర్శకుడు సందీప్ రాజ్ తో ఒక సినిమాను చేసేందుకు కమిట్ అయ్యాడట. ప్రముఖ నిర్మాణ సంస్థ ఈ సినిమాను నిర్మించేందుకు సిద్ధం అయ్యిందట. విశ్వసనీయంగా అందుతున్న సమాచారం ప్రకారం ఈ సినిమాకి గాను రవితేజ ఏకంగా రూ.25 కోట్ల రూపాయలను పారితోషికం గా అందుకోబోతున్నాడట.టాలీవుడ్ లో పాతిక కోట్లు.. అంతకు మించి పారితోషికం తీసుకుంటున్న హీరోలు కొద్ది మంది మాత్రమే ఉన్నారు. వారిలో రవితేజ కూడా చేరిపోయాడు. ఆ మధ్య వరుసగా ఫ్లాప్స్ పడటంతో ఒకానొక సమయంలో రవితేజ పనైపోయింది అంటూ ప్రచారం జరిగింది. కానీ ఆయన తిరిగి పుంజుకుని వరుస సినిమాల్లో నటిస్తున్నాడు. వరుసగా రెండు సక్సెస్ లు పడి వంద కోట్ల వసూళ్లు నమోదు అయితే రవితేజ రెమ్యూనరేషన్ మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయి.

## ఇంట్రెస్టింగ్ గా ఆకట్టుకుంటున్న సుధీర్ బాబు 'హరోం హర' ఫస్ట్ ట్రిగ్గర్ గ్లింప్స్




ప్రస్తుతం అమృతం ఫేమ్ హర్షవర్ధన్ దర్శకత్వంలో మామా మశ్చీంద్ర అనే మూవీ చేస్తోన్న నైట్రో స్టార్ సుధీర్ బాబు, మరోవైపు యువ దర్శకుడు జ్ఞానసాగర్ ద్వారక దర్శకత్వంలో నటిస్తున్న మూవీ హరోం హర. ది రివోల్ట్ అనే ట్యాగ్ లైన్ తో రూపొందుతోన్న ఈ మూవీ నుండి ఫస్ట్ ట్రిగ్గర్ పేరుతో గ్లింప్స్ టీజర్ ని కొద్దిసేపటి క్రితం మేకర్స్ యూట్యూబ్ లో విడుదల చేసారు. ఆకట్టుకునే బ్యాక్ గ్రౌండ్ స్కోర్, విజువల్స్, యాక్షన్ తో ఈ టీజర్ ప్రస్తుతం అందరినీ ఆకట్టుకుంటోంది. శ్రీ సుబ్రమణ్యేశ్వర సినిమాస్ బ్యానర్‌పై సుమంత్ జి నాయుడు ఈ మూవీని నిర్మిస్తున్నారు. 1989 చిత్తూరు జిల్లా కుప్పంలో సాగె కథగా రూపొందిన ఈ మూవీ ట్రిగ్గర్ గ్లింప్స్ లో 'అందరూ పవర్ కోసం గన్ పట్టుకుంటారు, కానీ ఇది యాడాడో తిరిగి నన్ను పట్టుకుంది' అంటూ సుధీర్ బాబు పలికిన డైలాగ్ బాగుంది. మొత్తంగా అయితే హరోం హర టీజర్ అందరినీ అలరించడంతో పాటు మూవీ పై మంచి అంచనాలు అయితే క్రియేట్ చేస్తోంది. కాగా ఈ భారీ పాన్ ఇండియన్ మూవీకి చైతన్ భరద్వాజ్ సంగీతం అందిస్తుండగా దీనిని తెలుగు, తమిళ, హిందీ భాషల్లో గ్రాండ్ గా డిసెంబర్ 22న థియేటర్స్ లో విడుదల చేయనున్నారు.

"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేడ్కర్



BUSINESS v/s SOCIAL ENGINEERING

20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి

BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు

SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.

స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది

అంబేడ్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేడ్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం

అంబేడ్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది

మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేడ్కర్

జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com